# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

07.01.2026 బుధవారం Wednusday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 184 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## కాలుష్య నివారణకు ఈవీ
# పాలసీ అమలు

- ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల పెంపునకు చర్యలు
- అసెంబ్లీలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్, జనవరి 6:** ఈవీ వాహనాల బ్యాటరీల సామర్థ్యం పెంపునకు కంపెనీలు చర్యలు చేపట్టాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈవి పాలసీ కింద తయారీదారులు, డీలర్లతో భేటీ ఏర్పాటు చేశామని అన్నారు. ఈవీ వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెంపునకు చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం శాసనసభలో పొన్నం మాట్లాడుతూ.. ఈవీ వాహనాల రాయితీ అమలుతో రూ.900 కోట్ల పన్ను నష్టం అని.. ఉద్యోగులు ఈవి వాహనాలు కొనుగోలు చేస్తే 20 శాతం తగ్గింపు ఉంటుందని పొన్నం తెలియజేశారు. ఉద్యోగులకు 20 శాతం వరకు తగ్గించాలని కంపెనీలను మిగతా 2 లో



## అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి 02



## కాలుష్య రహిత నగరంగా
# హైదరాబాద్
### మన పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తపన

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. 'హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం అని అన్నారు.

- నగరం లోపల ఉన్న పరిశ్రమలను అవతలికి తరలింపు
- నగరంలో పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండాలన్నదే లక్ష్యం
- పారిశ్రామిక ప్రాంతాలను నివాస యోగ్యంగా మారుస్తాం
- హిల్ట్‌పాలసీపై ప్రకటన చేస్తూ.. మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 6 :** ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. మనం ఇన్ఫర్మేషన్ రెవల్యూషన్‌లో ఉన్నామని, అంతరిక్షంలో ఇళ్లు కట్టుకోబోతున్నామని గొప్పలు చెప్పుకుంటున్నాం కానీ, ఈ భూమిపై పుట్టిన జీవికి స్వచ్ఛమైన గాలి, నీరు అందించలేని అసమర్థ నాగరికతలో ఉన్నామనేది చేదు నిజం. అభివృద్ధి పేరిట జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపి, రాబోయే తరాలకు ఒక 'క్లీన్ ఎన్విరాన్‌మెంట్'ను అందించడమే లక్ష్యంగా మిగతా 2 లో



## 10 నుంచి 16 వరకు
# సంక్రాంతి సెలవులు

- తెలంగాణ ప్రభుత్వం ప్రకటన
- సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

02

## రాయలసీమ లిఫ్టును ఆపింది ఎన్జీటీ



299 టీఎంసీలకు సంతకం చేసింది కేసీఆర్

జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం 02

## కేసీఆర్ చెప్పు ధూళికి కూడా
# సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్
- రేవంత్ రియల్ బ్రోకర్
- సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

03

సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు.





04

## ఆస్పత్రిలో చేరిన సోనియా

శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక



## 50 వేల లంచం

2

ఏసీబీకి చిక్కిన తహసీల్దార్



## హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

విచారణ 9వ తేదీకి వాయిదా 2

## టికెట్ ధరలు పెంచుకునే
# అవకాశం ఇవ్వండి

హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు 4

## వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి



- కోట తెలంగాణ వారసత్వ సంపద
- సీఎంకు కిషన్ రెడ్డి లేఖ

03

### నారాయణపేట జిల్లాలో
# విషాద ఘటన

చిన్నారులను హత్య చేసి ఆత్మహత్య యత్నం

నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయ త్నానికి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. 3

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | బుధవారం 7 జనవరి 2026



# 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులు

## తెలంగాణ ప్రభుత్వం ప్రకటన

**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ప్రకటించింది. జనవరి 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. ఈ సెలవులు ప్రభుత్వ, ప్రైవేటు, వాణిజ్య పాఠశాలలకు వర్తిస్తాయని పేర్కొంది. జనవరి 16వ తేదీన కనుమ రోజును పురస్కరించుకుని ఐచ్ఛిక సెలవు కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. కనుమ రోజున రైతులు తమ పండుగను ప్రత్యేకంగా చేసుకుంటారు. కనుమ రోజున ఉత్సవాలు, పండుగ సంబరాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. జనవరి 17వ తేదీ నుంచి అన్ని పాఠశాలలు తిరిగి ప్రారంభమవుతాయని స్పష్టం చేసింది. ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులను తమ ఇళ్లకు తీసుకురావడానికి తల్లిదండ్రులు ప్లాన్ చేసుకుంటున్నారు.

## సంక్రాంతి రద్దీకి ప్రత్యేక బస్సులు

**హైదరాబాద్, జనవరి 6 :** సంక్రాంతి పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఏపీ, తెలంగాణ జిల్లాలకు ఆర్టీసీ బస్సులు నడుపుతుందని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత తెలిపారు. ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ప్రత్యేక బస్సులను నడుపుతామని అన్నారు. ఈ మేరకు స్పెషల్ ఆపరేషన్స్‌పై మహాత్మాగాంధీ బస్టాండ్‌లో పోలీస్, ట్రాఫిక్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బస్సులపై వారికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ రాయలసీమ వైపు వెళ్లే బస్సులు ఆరాంఘర్.. ఉత్తర తెలంగాణకు జేబీఎస్.. విజయవాడ, నల్లగొండ, ఖమ్మం ప్రాంతాలకు ఎల్‌బీనగర్ నగర్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు చెప్పారు.

# రాజన్న ఆలయ మాజీ ప్రధానర్చకులు మృతి

## తీవ్ర సంతాపం తెలిపిన బిఆర్ఎస్ నేత కెటిఆర్



**వేములవాడ, జనవరి 6:** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు శ్రీ అప్పాల భీమాశంకర్ మృతి చెందారు. ఆయన మరణంపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన సంతాపం తెలియజేశారు. రాజన్న ఆలయానికి భీమాశంకర్ చేసిన సేవలు మరువలేనివి కొనియాడారు. గతంలో తాను వేములవాడ రాజన్న ఆలయాన్ని సందర్శించినప్పుడు దగ్గరుండి పూజ కార్యక్రమాలు నిర్వహించారని కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఆయన మరణం రాజన్న భక్తులకు, వేములవాడ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. భీమాశంకర్ గారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# హైకోర్టును ఆశ్రయించిన రకుల్ సోదరుడు

**హైదరాబాద్, జనవరి 6:** ప్రముఖ నటి సోదరుడు అమన్ ప్రీత్‌సింగ్ హైకోర్టును ఆశ్రయించాడు. మాసబ్ ట్యాంక్ పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని పిటిషన్ వేశాడు. డ్రగ్స్ కేసులో అమన్‌ప్రీత్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మాదకద్రవ్యాల విక్రేతల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసినట్లు కేసు నమోదైంది. అప్పటి నుంచి అమన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ వేశాడు. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 9వ తేదీకి వాయిదా వేసింది.

# ఏసీబీకి చిక్కిన మరో లంచావతారం

## 50 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ తాసిల్దార్



**కామారెడ్డి, జనవరి 6 :** కామారెడ్డి జిల్లాలో తహసీల్దార్ ఏసీబీ వలలో చిక్కాడు. రూ. 50 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్గా పనిచేస్తున్న యార్లగడ్డ శ్రీనివాస్ రావుతో పాటు లంచం తీసుకోవడంతో మద్యవర్తిగా వహించిన ప్రైవేట్ వ్యక్తి చినూరు అజయ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. మండలానికి చెందిన ఓ వ్యక్తి తన తండ్రి పేరుపై ఉన్న వ్యవసాయ భూమిని తన పేరు మీద బదిలీ చేయాలని కోరగా అందుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ నేతృత్వంలో సిబ్బంది కార్యాలయంపై మాటు వేసి తహసీల్దార్ లంచం తీసుకుంటుండగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇద్దరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి ప్రభుత్వం 'హిల్ట్' పాలసీకి శ్రీకారం చుట్టిందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. చాలా మంది హిల్ట్ పాలసీని కేవలం పారిశ్రామిక ప్రాంతాలను నివాస ప్రాంతాలుగా మార్చే ఒక సాదాసీదా 'ల్యాండ్ ట్రాన్స్‌ఫార్మేషన్' పక్రియగా చూస్తున్నారు. కానీ ఇది కేవలం రెవెన్యూ రికార్డుల్లో మార్పు కాదు. 'పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలికి తరలించి, మన పిల్లలకు పీల్చేందుకు స్వచ్ఛమైన గాలిని, తాగేందుకు విషరహితమైన నీటిని అందించాలన్నదే మా సంకల్పం. ఇది రాబోయే తరాల కోసం మా ప్రభుత్వం వేస్తున్న ఆరోగ్యకరమైన పునాది అని మంత్రి వివరించారు. 1970వ దశకంలో హైదరాబాద్ పారిశ్రామిక ప్రస్థానం మొదలైంది. అప్పట్లో బాలానగర్, సనత్ నగర్, ఉప్పల్, జీడిమెట్ల వంటి ప్రాంతాలు నగరం వెలుపల ఉండేవి. కానీ నేడు..ఈ ప్రాంతాలు నగరం నడిబొడ్డున చేరాయి. ఫ్యాక్టరీ గోడ పక్కనే అపార్ట్‌మెంట్లు వెలిశాయి. పరిశ్రమల చిమ్నీల నుండి వచ్చే విషపూరిత



పొగ నేరుగా బెడ్‌రూమ్‌ల్లోకి ప్రవేశిస్తోంది. నివాస గృహాలకు, పరిశ్రమలకు మధ్య ఉండాల్సిన 'బఫర్ జోన్' మాయమైపోయింది.మనం మన పిల్లల కోసం కోట్ల ఆస్తులు కూడబెట్టవచ్చు కానీ, వారు పీల్చే గాలి, తాగే నీరు విషతుల్యం అయితే ఆ ఆస్తుల వల్ల ఉపయోగం ఏంటని మంత్రి ప్రశ్నించారు. ఇది 'బిడ్డలకు బంగారు గిన్నెలో విషం ఇచ్చి తాగమన్నట్టు' ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి ఒక్కసారి నాశనమైతే తిరిగి రాదని, మనం ఈ భూమికి యజమానులం కాదని, కేవలం ధర్మకర్తలం మాత్రమేనని గుర్తుచేశారు. చరిత్రలో గొప్ప మార్పులన్నీ ఒకే అడుగుతో మొదలవుతాయని, అభివృద్ధి పేరిట జరుగుతున్న విధ్వంసాన్ని ఆపడానికి ఆ మొదటి అడుగు తెలంగాణ నుండే ఎందుకు పడకూడదని మంత్రి శ్రీధర్ బాబు ఉద్ఘాటించారు. రాజకీయ విమర్శలు పట్టించుకోకుండా, నేల మనుగడ కోసం, పిల్లల ప్రాణాలను కాపాడటం కోసం ఈ చారిత్రక బాధ్యతను ప్రభుత్వం భుజానెత్తుకుందని ఆయన స్పష్టం చేశారు. పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించడం ద్వారా హైదరాబాద్‌ను కేవలం కాంక్రీట్ వనంగా కాకుండా, ఒక నివాసయోగ్యమైన మహా నగరంగా మార్చడమే 'హిల్ట్' పాలసీ అంతిమ లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

# కాలుష్య నివారణకు ఈవీ పాలసీ అమలు

మొదటి పేజీ తరువాయి

కోరామని అన్నారు. ఎంఎస్ సి కంపెనీలు ఈవి వాహనాలు కొనుగోలు చేసేలా విధానం ఉంటుందని, పిఎం ఈ డ్రైవ్ కింద 575 ఆర్టిసి బస్సులు నడుస్తున్నాయని చెప్పారు. కొత్తగా 200కు పైగా ఈవి బస్సులు వస్తున్నాయని, వరంగల్ లో 100, నిజామాబాద్ లో 50 బస్సులు వస్తున్నాయని పేర్కొన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను స్క్రాప్ చేయాలని, స్క్రాప్ పాలసీ కింద ప్రోత్సాహం ఇచ్చేలా జివో తీసుకువచ్చామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఈవీ పాలసీని తీసుకువచ్చామని, ఈ ఏడాది కాలంలో లక్ష ఈవీ వాహనాలు అమ్ముడయ్యాయని వెల్లడించారు.కాలుష్యం తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై కేంద్రం సబ్సిడీ ఇస్తోందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అలా ఇస్తోందా? అని ప్రశ్నించారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఈవీలను తక్కువగా వినియోగిస్తున్నారు. రాష్ట్రం మొత్తంపై ఆ తరహా వాహనాలు 70 వేలే నడుస్తున్నాయి. కాలుష్యం తగ్గాలంటే ఈ సంఖ్య పెరగాలి.



రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ ప్రభుత్వం ప్రోత్సహించాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలి. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని వెంకట రమణారెడ్డి అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల మీద కేంద్రం సబ్సిడీ ఇస్తుంది.. తెలంగాణ ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల మీద సబ్సిడీ ఇస్తుందా? కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో 40శాతం మాత్రమే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఉందని తెలిపారు. ఛార్జింగ్ స్టేషన్లు లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రిక్ వాహనాలను వాడటం లేదని.. తెలంగాణలో 70 వేల ఎలక్ట్రిక్ వాహనాలే నడుస్తున్నాయని వెల్లడించారు. పొల్యూషన్ తగ్గాలంటే ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలి.. రోడ్ ట్యాక్స్, వెహికిల్ ట్యాక్స్ మినహాయిస్తూ.. ప్రోత్సహించాలని కోరారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు ఎలక్ట్రిక్ వాహనాలు వాడాలని తెలిపారు. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని చెప్పారు. త్రీ వీలర్, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలపై ప్రమోట్ చేయాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 'హైదరాబాద్‌ను పొల్యూషన్ ఫ్రీ చేయాలంటే.. ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి.. ఎలక్ట్రిక్, సోలార్ ప్యానెల్ తో నడిచే వాహనాలను ప్రోత్సహించాలి.. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలి.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి.. ఇవీ పాలసీని తీసుకుని వస్తున్నందుకు ధన్యవాదాలు' అని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలంటే ఈవీలను వాడాలని చెప్పారు. వినియోగం పెరిగేందుకు పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పించాలని.. పార్కింగ్ స్థలాల్లో ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈవీ పాలసీ తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్జీటీ

## 299 టీఎంసీలకు సంతకం చేసింది కేసీఆర్

## జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం

హైదరాబాద్, జనవరి 6 : 90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా–గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. ఇవ్వాల్సిన.. లీగల్, టెక్నికల్ డేటా ఇస్తే 45 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతి వస్తుంది. మిగతా 45 టీఎంసీల కోసం ట్రైబ్యునల్‌లో గట్టిగా వాదిస్తే అనుమతులు వస్తాయి. 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం జీవోలు ఇచ్చింది.. కానీ, నీటి కేటాయింపులు మాత్రం చేయలేదు. ఆ తరువాత కేసీఆర్ 299 టీఎంసీలకు సంతకం చేసి.. తెలంగాణకు వచ్చిన అవకాశాన్ని కోల్పోయారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధిలేదు. ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు. దీనికి కేసీఆర్ ఏం సమాధానం చెబుతారు. కేఆర్ఎంబీ కొత్తగా నీటి కేటాయింపులు చేయదు' అని పేర్కొన్నారు.

# అశాస్త్రీయంగా జిల్లాల ఏర్పాటు

## అసెంబ్లీలో చర్చించి సరిచేస్తామన్న పొంగులేటి



**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో గత ప్రభుత్వం జిల్లాలు, మండలాలను అశాస్త్రీయంగా, అసంబద్ధంగా రూపొందించిందని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని సవరించాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ..మ్యాజిక్ ఫిగర్ కోసమే రాష్ట్రంలో మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేపట్టిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో అశాస్త్రీయంగా జరిగిన మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణను సరిచేస్తామని పొంగులేటి పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ తప్పిదాలతో ఒకే నియోజకవర్గంలోని నాలుగు మండలాలు.. నాలుగు జిల్లాల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించి అందరి ఆమోదంతో పునర్వ్యవస్థీకరణ చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

# వరంగల్ కోట భూ ఆక్రమణలు తొలగించండి

## కోట తెలంగాణ వారసత్వ సంపద

## సీఎంకు కిషన్ రెడ్డి లేఖ

న్యూఢిల్లీ, జనవరి 6: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మంగళవారం లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. ప్రధానంగా వరంగల్ కోట భూములను భారత పురావస్తుశాఖకు చెందినవిగా గుర్తించాలని సూచించారు. కోట భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. కోట భూముల్లోని ఆక్రమణదారులను తొలగించడం గురించి ఈ లేఖలో ప్రస్తావించారు.దాదాపు 250 సంవత్సరాలపాటు కాకతీయుల రాజధానిగా కీర్తిగడించి ఘనమైన చారిత్రక నేపథ్యం, సాంస్కృతిక వైభవంతో అలరారిన ఓరుగల్లు పట్టణం.. తెలంగాణ వారసత్వ సంపదకు నిలయంగా విరాజిల్లుతోందని వ్యాఖ్యానించారు కిషన్‌రెడ్డి. కాకతీయుల కాలంలో ఇతర రాజ్యాల నుంచి ఎదురయ్యే దండయాత్రల నుంచి రాజధానికి రక్షణ కల్పించటం కోసం ఒక ప్రణాళిక ప్రకారం 7 ప్రాకారాలతో వరంగల్ కోటను ఎంతో పకడ్బందీగా నిర్మించారని పేర్కొన్నారు. ఢిల్లీ సుల్తానులు, హైదరాబాద్ నవాబుల దాడులను ఎదుర్కొన్న కోటని అభివర్ణించారు. నేటికీ కాకతీయుల శౌర్య పరాక్రమాలకు ప్రతీకగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతిరోజూ వేలాదిమంది పర్యాటకులు ఈ కోటను సందర్శించి కోటలో దాగి ఉన్న శిల్ప సంపద, నిర్మాణ నైపుణ్యం, వందలాది ఆలయాలు, వాటి నేపథ్యం, కోట ప్రాధాన్యం గురించి తెలుసుకుంటున్నారని వెల్లడించారు కిషన్‌రెడ్డి. పర్యాటకులను మరింతగా ఆకర్షించేందుకు కేందప్రభుత్వం ఇటీవలే సౌండ్, ఇల్యూమినేషన్ లైటింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్



ఇండియా (ఎఎస్ఐ) పర్యవేక్షణలో ఉన్న వరంగల్ కోట పరిరక్షణకు, నిర్మాణాల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన ఈ వరంగల్ కోటకు చుట్టూ ఉన్న 7 ప్రాకారాల్లో ప్రస్తుతం 3 ప్రాకారాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు కిషన్‌రెడ్డి. 3 ప్రాకారాలతో పాటు ఇతర ప్రాకారాలను కొంతమంది స్థానికులు ఆక్రమించి కోట భూముల్లో అనేక అక్రమ కట్టడాలు నిర్మించారని వెల్లడించారు. వరంగల్ కోట అధీనంలో ఉన్న ఒక స్మారక ప్రదేశమని, దీనికి సంబంధించిన భూములను ఆక్రమించడం, అందులో అక్రమంగా నిర్మాణాలను నిర్మించడం చట్టరీత్యానేరమని చెప్పుకొచ్చారు. వెంటనే ఆక్రమించిన భూములను ఖాళీ చేయాలని కోరుతూ ఎఎస్ఐ అధికారులు ఆక్రమణదారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చారని ప్రస్తావించారు కిషన్‌రెడ్డి. దే విషయాన్ని తెలియజేస్తూ తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఎఎస్ఐ అధికారులు 04.11.2022న అలాగే, ఇటీవల 01.12.2025న వరంగల్ జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు లేఖలు రాశానని గుర్తుచేశారు. తాను లేఖ రాసిన కోట భూములను పరిరక్షించటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ ఎటువంటి చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# కేసీఆర్ చెప్పు ధూళికి సరితూగని రేవంత్

- తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్
- రేవంత్ మాత్రం రియల్ బ్రోకర్
- సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



**జనగామ, జనవరి 6:** సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పు ధూళికి కూడా సరితూగడని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం జనగామలో బీఆర్ఎస్ తరఫున గెలిచిన సర్పంచ్‌లతో ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్‌రెడ్డిపైన, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శల వర్షం గుప్పించారు. తెలంగాణ తెచ్చిన మొనగాడు కేసీఆర్ అని, అందుకే ఆయన తన తండ్రి అని గర్వంగా చెప్పుకుంటానని కేటీఆర్ అన్నారు. అలాంటి మొనగాడిని సవాలు చేస్తున్న రేవంత్ రెడ్డి అనేటోడు ఆయన చెప్పు ధూళికి కూడా సరిపోడని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఒక్క ప్రెస్ మీట్ పెడితెనే రేవంత్ రెడ్డి ఆగమాగం అయితున్నడని, ఆయన అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే అక్కడే గుండె ఆగి సస్తడని అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిద్దామని ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రి చేయాలన్న ఆలోచనతోనే ఓటు వేసి ఆయనను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్క సర్పంచి మున్సిపల్ ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాలని కోరారు. వరంగల్ జిల్లాలో సర్పంచులు పెద్ద సంఖ్యలో గెలిచారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు పాల్పడ్డా, ఒత్తిళ్లకు గురిచేసినా పార్టీ కోసం నిలబడ్డారని ప్రశంసించారు. బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు చెప్పారు. జనగామ ర్యాలీ చూస్తే 'కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు' అనిపించిందని అన్నారు. ప్రజలు గులాబీ జెండాను చూడగానే చప్పట్లు కొడుతుంటే సంతోషం అనిపించిందని, కాళోజీ మాటలు గుర్తొచ్చాయని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అయితారా అని ప్రజలు కసితో ఎదురుచూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో ఏ పాత్ర లేకున్నా అన్ని పదవులు ఇచ్చిన పార్టీని వదిలి కడియం శ్రీహరి సీఎం రేవంత్ రెడ్డితో కలిశాడని విమర్శించారు. ఇక్కడి నిబద్ధత కలిగిన కార్యకర్తలు బీఆర్ఎస్ బలపర్చిన 150 మంది సర్పంచులను గెలిపించారని మెచ్చుకున్నారు. చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, రాణి రుద్రమదేవి పుట్టిన గడ్డ ఇదని కేటీఆర్ కీర్తించారు. సీఎం రేవంత్‌రెడ్డిపైన, రాష్ట్ర ప్రభుత్వంపైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రేవంత్‌రెడ్డి పాలన చేతగాక బీఆర్ఎస్ మీద నిందలు వేస్తున్నాడని ఆరోపించారు. ఏదో అడ్డిమారి గుడ్డిసూటిల సీఎం అయిన రేవంత్‌రెడ్డి.. మూడేళ్లు టైమ్‌పాస్ చేసిపోక అవాకులు, చెవాకులు పేలుతున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి రైతులకు యూరియా ఇయ్య చేతగాదుగానీ.. అబద్దాలు అనర్గళంగా వస్తయని ఎద్దేవా చేశారు.'కేసీఆర్‌ను మల్ల మొలకెత్తనియ్యను' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి శపథం చేయడంపైనా కేటీఆర్గ ÷ రైయ్యారు. 'నువ్వేంది కేసీఆర్‌ను మొలకెత్తనియ్యకపోయేది' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ కాంగ్రెస్ పార్టీ 60 ఏండ్లు తెలంగాణను తొక్కిపట్టిందని, తెలంగాణను మొలకెత్తనివ్వమని విర్రవీగిందని, అసుంటి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను మొలిపించిన మొగోడు, మొనగాడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రైతులకు యూరియా ఇవ్వడంలో రేవంత్‌రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. సరిపడా యూరియా అందక రైతులు గోస పడుతున్నరని ఆవేదన వెలిబుచ్చారు. 'రేవంత్ పాలనలో యూరియా షాప్‌ల లేదు, యాప్‌ల లేదు' అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు కొత్తగా కార్డు అంటూ కొత్త పాట అందుకున్నరని అన్నారు. 'రైతులకు యూరియా తెలివిలేక నాటకాలాడుతున్న దద్దమ్మలు ఈ కాంగ్రెసోళ్లు' అని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రైతులకు సరిపడా ఎరువులు అందాయని, ఎరువుల దుకాణాల ముందు రైతులు లైన్‌లలో నిలబడాల్సిన అసవరం రాలేదని కేటీఆర్ గుర్తుచేశారు. కేసీఆర్ స్వయంగా రైతు కాబట్టి రైతుల సమస్యలు తెలుసని, ఆయన రేవంత్‌రెడ్డిలా రియల్ ఎస్టేట్ బ్రోకర్ కాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్‌ను కాదు.. రాహుల్‌ను ఉరితీయాలి

అది గౌరవ సభ కాదు.. కౌరవ సభ

అసెంబ్లీ తీరుపై మండిపడ్డ కేటీఆర్

అసెంబ్లీ నడుస్తున్న తీరుపై కేటీఆర్ హాట్ కామెంట్స్ చేశారు. అసెంబ్లీ గౌరవ సభ కాదని.. కౌరవ సభ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ బూతుల సభగా మారిందని మండిపడ్డారు. మంగళవారం జనగామలో పర్యటించిన కేటీఆర్.. రాహుల్ గాంధీ లీడర్ కాదని.. రీడర్ అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. వరంగల్‌లో రైతులకు ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను మరిచిన రాహుల్ గాంధీని ఉరితీయాలని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేశారు. 'కుటుంబం అన్నాక గొడవలు ఉంటాయని.. అలుగుడు గులుగుడు ఉంటది, సర్దుకుపోవాలన్నారు. లేదంటే.. కాంగ్రెస్ వాళ్లకు సందు దొరుకుతది' అని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి నిస్సిగ్గుగా ఇచ్చిన హామీలన్నింటినీ మర్చిపోయారని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్ రెడ్డి అన్న కామెంట్స్‌ని ప్రస్తావించిన కేటీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణను తెచ్చినందుకు కేసీఆర్‌ను ఉరి తీయాలా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రైతుల అవస్థలను కూడా కేటీఆర్ ప్రస్తావించారు. యాప్‌లో యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ బ్రోకర్ అంటూ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.



## నారాయణపేట జిల్లాలో విషాదం

చిన్నారులను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నం

**నారాయణపేట, జనవరి 6:** నారాయణపేట జిల్లా మరికల్ మండలం తీలేరు గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. ఓ తండ్రి ఇద్దరు చిన్న పిల్లలను హత్య చేసి తానూ ఆత్మహత్యాయత్నాని కి పాల్పడిన విషాద సంఘటన తీవ్రంగా కలచివేసింది. తీలేరు గ్రామానికి చెందిన శివరాం తన ఇద్దరు పిల్లలు రిత్విక (8), చైతన్య (5)లను కోయిల్ సాగర్ కెనాల్‌లోకి తోసివేసి హత్య చేశాడు. కెనాల్‌లో పడిన ఇద్దరు చిన్నారులు అక్కడికక్కడే మృతి చెందారు. అనంతరం శివరాం కూడా ఆత్మహత్యకు ప్రయత్నించాడు. స్థానికులు గుర్తించి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. పోలీసుల ప్రాథమిక విచారణలో శివరాం కొన్నేళ్లుగా భార్యతో దూరంగా ఉంటూ మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు తెలుస్తోంది. కుటుంబ సమస్యలే ఈ ఘోరానికి కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. ఇద్దరు చిన్నారుల మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. భార్య కాపురానికి రావడం లేదనే కోపంతో పిల్లలు రితిక (9), కుమారుడు చైతన్య (6)ను తండ్రి శివరాములు ఉరితీసి హత్య చేశాడు. అనంతరం యాపల్ చెరువులో వారి మృతదేహాలను పడేసి.. విద్యుత్ తీగలు పట్టుకుని చనిపోయేందుకు యత్నించి విఫలమయ్యాడు. ఆ తర్వాత పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. శివరాములును స్థానికులు మహబూబ్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# సింగరేణి భూ సేకరణ వ్యవహారం

- ఇండ్ల కూల్చివేతపై మండిపడ్డ గ్రామస్థులు
- ఆందోళనకు దిగడంతో ట్రాఫిక్ జామ్



**పెద్దపల్లి, జనవరి 6:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రామగుండం 3 ఏరియా ఓసీపీ 2 విస్తరణలో భాగంగా సింగరేణి యాజమాన్యం భూసేకరణ పనులను ప్రారంభించడంతో గ్రామస్తులు ఆందోళనకు దిగారు. తమకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా.. ఎలాంటి నోటీసులు జారీచేయకుండానే ఇండ్లను కూల్చివేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కొద్దిరోజుల క్రితమే బుధవారంపేటలో ఉన్న పాత నిర్మాణాలకు ఇంటి నెంబర్లు కేటాయించిన అధికారులు, కొత్తగా వెలిసిన ఇండ్లకు అనుమతి ఇవ్వకుండా ఆదేశాలిచ్చారు. బుధవారంపేట గ్రామాన్ని పూర్తిగా సింగరేణి సేకరించాలని, లేదంటే పనులను అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరించినా కొద్ది రోజులుగా ఆ గ్రామంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో మంగళవారం రామగిరి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్, రెవెన్యూ, సింగరేణి అధికారుల సమక్షంలో అక్రమ కట్టడాలనే నెపంతో బుధవారంపేటలోని పలువురు బాధితుల ఇండ్లను కూల్చివేశారు. 'అయితే ఈ కూల్చివేతకు ముందు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఆ ఇండ్ల వద్ద ఎవరులేని సమయంలోనే అధికారులు యంత్రాలతో ఇళ్లను నేలమట్టం చేశారని బాధితులు వాపోయారు. దాంతో ఆగ్రహించిన బుధవారంపేట గ్రామస్తులు మంథని?పెద్దపల్లి ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. సొంత పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే ఎలా అక్రమమవుతాయి? నోటీసులు లేకుండా కూల్చివేతకు ఎవరు అనుమతి ఇచ్చారు?' అంటూ బాధితులు అధికారులను ప్రశ్నించారు.'జిల్లా కలెక్టర్ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతకు ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేవరకు ఆందోళన విరమించేది లేదని భీష్మించారు. ధర్నా కారణంగా మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న గోదావరిఖని వన్, టూ టౌన్ సీఐలు, ఎస్సైలు శ్రీనివాస్, దివ్యతోపాటు స్పెషల్ పార్టీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చలు జరిపారు. అయినప్పటికీ బాధితులు తమ ఆందోళనను విరమించేందుకు ససేమిరా అన్నారు.దనంతరం గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను శాంతింపజేస్తూ సానుకూలంగా చర్చలు జరిపారు. తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళనను విరమించారు. అయితే నోటీసులు లేకుండా, బాధితులకు సమాచారం ఇవ్వకుండా జరిగిన కూల్చివేతపై సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని గ్రామస్తులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యం లేదు

దానం, కడియం లాంటి వారే చేరారు

తనకు మంత్రి పది ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీకే నష్టం

మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డి



**హైదరాబాద్, జనవరి 6:** ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి స్వీట్ వార్నింగ్ కూడా ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి మంగళవారం నాడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న కవిత ఎపిసోడ్‌పై స్పందించారు. కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారాయన. దానం నాగేందర్, కడియం శ్రీహరి తమ పార్టీలోకి వస్తారని ఊహించలేదని.. చివరికి వారు వచ్చారు కదా అని ఉదహరించారు మల్‌రెడ్డి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి కూడా చిన్నపాటి వార్నింగ్ ఇచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎప్పటి నుంచో మంత్రి పదవి ఆశిస్తున్నారు. హైదరాబాద్ కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని పలుమార్లు బహిరంగంగానే అడుగుతూ వచ్చారు. ఇప్పుడు కూడా అదే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం కలుగుతుందని పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. పార్టీ పెద్దలు ఆలోచించాలని కోరారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పుపైనా ఆయన స్పందించారు. పేరు మార్పు తనకు ఇష్టం లేదన్నారు. రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది కేవలం ఊహాగానమే అని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని.. జిల్లా స్వరూపం మాత్రం మారొద్దని ప్రభుత్వాన్ని మల్‌రెడ్డి కోరారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ భూమ్ పెరిగిందన్నారు. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవరూ అమ్మడం లేదన్నారు. ఫార్మాసిటీపై పోరాటం చేసినందుకే గతంలో తనను కేసీఆర్ ఓడగొట్టారని మల్‌రెడ్డి చెప్పారు. నాటి ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం ఫార్మాసిటీ వచ్చి ఉంటే 50 కిలోమీటర్ల మేర పొల్యూషన్ అయ్యేదన్నారు.


# పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ శ్రీనివాస గౌడ్



**మహబూబ్‌నగర్, జనవరి 6:** ఉమ్మడి ఏపీలో అత్యంత దారుణంగా నష్టపోయిన జిల్లా పాలమూరు అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాలమూరు జిల్లాను మంత్రులు ఎవరూ పట్టించుకోలేదని తెలిపారు. ఆస్తులు కూడబెట్టుకున్నారు తప్ప రైతులను ఆదుకోలేదని విమర్శించారు. పాలమూరులో పడావు పడ్డ ప్రాజెక్టులపై గులాబీ పార్టీ సమరభేరీ మోగించింది. ఈ క్రమంలో జూరాల ప్రాజెక్టును మాజీ మంత్రులు నింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లతో కూడిన బీఆర్ఎస్ ప్రతినిధుల బృందం సందర్శించింది. నార్లపూర్ పంప్‌హౌజ్, రిజర్వాయర్, వట్టెం పంప్‌హౌజ్, కరివెన రిజర్వాయర్లను సందర్శించారు. ప్రాజెక్టులను పడావు పెట్టిన ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఏపీలో రెండు ట్రిబ్యునల్‌లు ఏర్పాటైనా పాలమూరును పట్టించుకోలేదని అన్నారు. జూరాల ప్రాజెక్టు మొత్తం ఎండిపోతుందని శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి పంటలకు జూరాల ఆయకట్టుకు క్రాప్ హాలీడే ఇచ్చారని తెలిపారు. ఈ జూరాల నుంచి 70 టీఎంసీల నీటిని ఎత్తిపోస్తారా అని ప్రశ్నించారు. ఇదేం ప్రభుత్వం? అసలు నీళ్ల మీద సోయి ఉందా అని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును 90 శాతం పూర్తి చేసుకున్నామని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తట్టెడు మన్ను తీయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తారా అని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పాలమూరు మళ్లీ దివాలా తీసేలా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. పాలమూరును సస్యశ్యామలం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. రాజకీయ కోణంలో చూడకుండా పాలమూరు బాగు చేయాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ 45 టీఎంసీలకు ఒప్పుకోమని తెలిపారు. మా పాలమూరు జిల్లాకు కేటాయించిన నీళ్లు మాకు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు మీరిచ్చిన నీళ్ల కంటే డబుల్ నీళ్లను కేటాయించుకుంటామని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుదాం: జగ్గారెడ్డి



**సంగారెడ్డి, జనవరి 6:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాల్టీల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పార్టీ కేడర్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలో స్థానిక, సదాశివపేట మున్సిపల్ ఎన్నికల సమావేశాన్ని జగ్గారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ.. తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవద్దని కేడర్‌కు స్పష్టం చేశారు. భవిష్యత్ ఎమ్మెల్యే అభ్యర్థి నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావద్దన్నారు. తాను ప్రచారానికి రాకున్నా.. ఈ జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు నమ్ముతారని విశ్వాసం వ్యక్తం చేశారు. మీ గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే తీరుస్తానంటూ కేడర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. తన జీవితంలో మొత్తం పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని తానెప్పుడు రాజకీయం చేయలేదని చెప్పారు.అధికారంలో ఉన్నామని.. పోలీసులను అడ్డం పెట్టుకొని గెలవాలని చూడవద్దని పార్టీ నేతలకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.



సంపాదకీయం

# రాజకీయ అవినీతికి శిక్ష ఏదీ?

రాజకీయ అవినీతికి శిక్షలు లేకుండా పోయాయి. విచారణలు ఏళ్లకు ఏళ్లు సాగుతుంటాయి. ఆధారాలు ఉండవు. ఉన్నా వాటిని మాయం చేస్తారు. భారతదేశంలో రాజకీయ అవినీతి కారణంగా రాజకీయ పార్టీలు ఆడిందే ఆటగా సాగుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే విభజన తరవాత ఉమ్మడి ఎపి నష్టపోయినంతగా గతంలో ఏ రాష్ట్రం కూడా నష్టపోలేదు. ఈ విభజన కేవలం కెసిఆర్ కుటుంబాన్ని, జగన్ కుటుంబాన్ని మాత్రమే కోటీశ్వరులను చేసింది. విభజనతో తెలంగాణ దగాపడ్డదన్నది ముమ్మాటికీ నిజం. ఉద్యమకారుల ముసుగులో నాటి పాలకులు వ్యూహాత్మకంగా ప్రజలను నమ్మించి మోసం చేశారు. ఈ క్రమంలో అప్పులు చేసి రెండు రాష్ట్రాలను అప్పుల ఊబిలోకి నెట్టారు. బంగారు తెలంగాణ, ధనిక తెలంగాణ అంటూ కెసిఆర్ తడిబట్టతో గొంతు కోశారు. వీరి నేరాలను రుజువు చేసేదెవరు? ఎందుకంటే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రెండేళ్లయినా కెసిఆర్ అవినీతిపై విచారణ జరగడం లేదు. ఏ కేసులోనూ అవినీతిని రుజువు చేసే చర్యలు చేపట్టలేదు. అలాగే చంద్రబాబు నాయుడు కూడా జగన్ అవినీతి వ్యవహమారాలపై మాట్లాడడం లేదు. విచారణలు జరగడం లేదు. జగన్‌ను తిట్టిపోయడమే తప్ప చేసిదేమీ లేదు. దీనిని బట్టి రాజకీయ పార్టీలు అవగాహనతో ఉంటున్నాయన్న అనుమానం ప్రజల్లో ఉంది. అయితే తాజాగా కవిత తన సొంత కుటుంబం పైనా, బిఆర్ఎస్ వ్యవహారాల పైనా చేసిన ఆరోపణలు పరిశీలిస్తే.. గత పదేళ్లుగా ప్రజలు ఇవే అంశాలపై చర్చించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎంతగా నష్టపోయామో కుమిలిపోయారు. అందుకే కెసిఆర్‌ను ఓడించి సంబుర పడ్డారు. అయితే ఇప్పుడ చెబుతున్న విషయాలపై ఆనాడు కవిత వేటికీ స్పందించలేదు. లక్షల కోట్లకు కెసిఆర్ కుటుంబం, ఆయన అనుచరులు, ఆనాటి మంత్రులు, ఇలా అంతా పడగలెత్తారు. కానీఒక్కటంటే ఒక్కటి కూడా బయటకు రాలేదు. ఓ ఉద్యోగి వేయి రూపాయలు లంచం తీసుకుంటే పట్టుకుంటున్న పోలీసులు కూడా వారిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై కేంద్రం కూడా నాలుగు రాళ్లు వేసి ఊరుకుంటుందే తప్ప పట్టించుకోవడం లేదు. ఇలా ఏళ్లుగా అవినీతి కేసుల నుంచి రాజకీయ పార్టీల నేతలు సమ–ర్థంగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసే ఇందుకు పెద్ద ఉదాహరణ. తాజాగా కెసిఆర్ తనయ కవిత ఇప్పుడు సంచలన ఆరోపణలు చేశారు. ఎంతగా అవినీతి జరిగిందో తెలియచేశారు. తండ్రి, బావ అన్నలతో పాటు ఆనాటి మంత్రులు ఎవరెవరు ఎంతగా మేశారో చెప్పారు. వీటి ఆధారంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రరావు కూడా స్పందించి, చర్యలకు డిమాండ్ చేశారు. ఇప్పుడు నిజాయితీ నిరూపించుకోవాల్సిన బాధయత సిఎం రేవంత్‌పై ఉంది. అవినీతి పట్ల ఆచన వైఖరి ఏంటన్నది తెలియాలి. తెలంగాణ వచ్చాక మంచి జరుగుతుందని ప్రజలకు ఆశ ఉండేదని, కానీ, వారి ఆశలన్నింటినీ పదేళ్ల కాలంలో అడియాసలు చేశారని కవిత స్వయంగా ప్రకటించారు. ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వలేదు సరికదా.. తెలంగాణ కోసం పోరాడిన లక్షలాదిమంది ఉద్యమకారులకు గౌరవం కూడా దక్కలేదు. చివరికి, అమర వీరుల స్మారక స్థూపం, అంబేద్కర్ విగ్రహం నిర్మాణంలోనూ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన తరవాత ఆమె తరచూ అవినీతిపై ఆరోపణలు చేస్తూ వచ్చారు. తనది ఆత్మగౌరవ పోరాటమని, ఆస్తుల పంచాయితీ కాదని అంటోంది. అయితే ఆస్తుల పంచాయితీ అని ఇప్పుడు స్పష్టంగా తేలిపోయింది. ఎందుకంటే లక్షల కోట్ల అవినీతి సొమ్మును దాచుకుని తనకు వాటా ఇవ్వలేన్న బాధతోనే ఆమె బయటకు వచ్చారు. లేదా ఆస్తి అడిగతే గెంటివుంటారు. ఈ రెంటిలో ఏదో ఒకటి అయివుంటుంది. అందుకే ఆమె బాధను మింగలేక తన తండ్రి కేసీఆర్‌పైనా, ఆయన పాలనపైనా తీవ్ర ఆరోపణలు చేశారు. కొద్ది రోజులుగా తనలో దాచుకున్న ఆక్రోశాన్ని వెళ్లగక్కుతూ భావోద్వేగానికి గురయ్యారు. కొత్తగా వచ్చినవాళ్లు, ఉద్యమంతో సంబంధం లేని వాళ్లు సైతం తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏమిటని ప్రశ్నిస్తున్నారని, అందుకే ఈ విషయాలు చెబుతున్నానని కవిత వ్యాఖ్యానించారు. ఇక కాళేశ్వరం కెసిఆర్ ఎటిఎంగా మారిందని స్వయంగా ప్రధాని మోడీ, అమిత్ షాలు పదేపదే ఆరోపించారు పదేళ్లలో రూ.1.89 లక్షల కోట్లు ఖర్చు చేసి 14 లక్షల ఎకరాలకే నీళ్లు ఇచ్చారని, అవే డబ్బులతో 25 లక్షలమంది పేదలకు ఇళ్లు ఇవ్వవచ్చునని తాజాగా కవిత కూడా వ్యాఖ్యానించారు. ఉద్యమకారుల సమస్యలు కేసీఆర్‌కు చేరకుండా అడ్డుగోడ కట్టారని విమర్శించిన కవిత ఆనాడు తానూ ఓ సిఎం కూతురుగా, ఎంపిగా ఉన్నానన్న విషయం మరచి పోయారు. ఈ విషయాలన్నీ ఆనాడే అంతర్గతంగా అయినా లేవనెత్తి ఉంటే వాటికి విలువ ఉండేది. తెలంగాణలో అవినీతి లేని పారదర్శక విధానాన్ని చూడాలనుకున్నామని, కానీ జరగలేదని కవిత వ్యాఖ్యానించారు. అంటే కెసిఆర్ అవినీతి పాలన నిజమే అని కవత చెప్పేశారు. పారదర్శకత అన్నది ముసుగు అన్నది కూడా తేలిపోయింది. పార్టీలో, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని కవిత వెల్లడించారు. కొంతమంది ప్రజా ప్రతినిధులు చేస్తున్న అవినీతిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు లేవని వివరించారు. అమరజ్యోతి, సచివాలయం, అంబేద్కర్ విగ్రహం, కలెక్టరేట్ల నిర్మాణంలో అవినీతి జరిగింది. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. 1969 ఉద్యమకారులనూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాల ట్యాగ్‌లైన్‌కు గండికొట్టేశారు. ఇసుక దందాల కారణంగా నేరెళ్ల లాంటి దురాగతాలు జరిగాయని, అయినా అప్పట్లో చర్యలు తీసుకోలేదని తెలిపారు. తెలంగాణ వచ్చాక కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయకపోగా పెంచి పోషించారని తప్పుబట్టారు. ధర్నా చౌక్‌ను తీసేయాలని నిర్ణయించినప్పుడు తాను వ్యతిరేకించానని, తెలంగాణ వచ్చాక ధర్నా చౌక్ ఎందుకని.. అన్ని సమస్యలనూ పరిష్కరిస్తామని కేసీఆర్ చెప్పారని, కానీ, అవేవీ అమలు కాలేదని తప్పుబట్టారు. మొత్తంగా కవిత తను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉండాలి. తన వద్ద ఉన్న ఆధారాలను ప్రభుత్వానికి లేదా విచారణకు సమర్పించాలి. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై గళమెత్తాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బాధలు పోతాయన్న వాదనలు తప్పని తేలింది. ఆంధ్రావాళ్లను అన్యాయంగా నిందించిన తెలంగాణ ఉద్యమకారులు ఇప్పుడు కళ్లు తెరవాలి. అసలు ద్రోహులు తెలంగాణ వారే అని గుర్తించి మరో ఉద్యమానికి సిద్దం కావాలి.

# వెనెజువెలా అధ్యక్ష భవనం వద్ద కాల్పులు

- మాకు సంబంధం లేదని ప్రకటించిన అమెరికా



**కారకాస్, జనవరి 6:** వెనెజువెలా రాజధాని కారకాస్‌లోని అధ్యక్ష భవనం వద్ద భారీ కాల్పులు, పేలుళ్ల కలకలం రేపాయి. అధ్యక్షుడు నికోలస్ మదురోను యూఎస్ భద్రతా సిబ్బంది అరెస్ట్ చేసి తీసుకెళ్లిన తరువాత వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్జ్ ప్రమాణం స్వీకారం చేశారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే అంటే సోమవారం రాత్రి సమయంలో కారకాస్‌లోని అధ్యక్ష భవనంపై గుర్తు తెలియని డ్రోన్ సంచరించింది. దీనిని గమనించిన భద్రతా దళాలు.. డ్రోన్‌పై అటాక్ చేశాయి. భారీగా కాల్పులు జరిపాయి. ప్రస్తుతం అక్కడ వాతావరణం ప్రశాంతంగా ఉన్నట్లు సమాచారం. కాగా, ఈ కాల్పులకు ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఇదిలాఉంటే.. ఈ కాల్పుల ఘటనకు అమెరికాకు సంబంధం లేదని వైట్‌హౌస్ నుంచి ఒక ప్రకటన వచ్చింది. డ్రోన్ విషయంలో అమెరికా ప్రమేయం ఏమాత్రం లేదని ప్రకటనలో పేర్కొంది వైట్‌హౌస్. ఇకపోతే అమెరికా డెల్టా ఫోర్స్ సైన్యం జనవరి 3వ తేదీన వెనెజువెలాపై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఎ÷–లోర్స్‌ను కస్టడీలోకి తీసుకుంది. తాజాగా నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియాను అమెరికా అధికారులు న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో మదురో తన వాదనలు వినిపిస్తూ.. తాను ఏ తప్పూ చేయలేదని, తనను కిడ్నాప్ చేశారని జడ్జి ముందు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మదురోపై ఉన్న నార్కో టెర్రరిజం ఆరోపణలను జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్ చదివి వినిపించగా.. అందుకు మదురో సమాధానం ఇస్తూ, తాను నిర్దోషినని, తనకు ఏమీ తెలియదని జవాబు ఇచ్చారు. అంతకు ముందు మదురోను కోర్టుకు తీసుకెళ్తున్న విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ వీడియోలో మదురో కుంటుతున్నట్టు నడుస్తున్నారు. మదురో చేతికి సంకెళ్లు వేసి ఉన్నాయి. బూడిద రంగు ట్రాక్‌సూట్ ధరించి ఉన్న ఆయన సాయుధ ట్రక్కు నుంచి దిగి నెమ్మదిగా హెలికాప్టర్ వైపు నడుస్తున్నారు. ఆ వీడియో చూసిన వాళ్లు మదురోకు గాయాలు అయినట్టు అనుమానిస్తున్నారు. మదురో ఇప్పటికీ తనను తాను వెనెజువెలా అధ్యక్షుడిగా న్యాయమూర్తికి పరిచయం చేసుకున్నారు. తాను అక్కడ కిడ్నాప్‌నకు గురయ్యానని చెప్పారు. కాగా, మదురో భార్య సిలియా ఫ్లోర్స్ కూడా న్యాయమూర్తికి తన వాదన వినిపించారు. తాను ఏ తప్పు చేయలేదని, పూర్తిగా అమాయకురాలినని జవాబు ఇచ్చారు. కాగా, మదురోపై మోపిన అభియోగాలను క్షుణ్ణంగా పరిశీలించిన జడ్జి ఆల్విన్ హెల్లర్ స్టీన్.. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేశారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ

శ్వాసకోస సంబంధ సమస్యలతో చేరిక



**న్యూఢిల్లీ, జనవరి 6:** కాంగ్రెస్ పార్లమెంటరీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆమెను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆస్పత్రిలో చేర్పించారు. సోనియాగాంధీ తీవ్రమైన దగ్గుతో బాధపడుతున్న నేపథ్యంలో ఆమెను వైద్యులు పర్యవేక్షణలో ఉంచారు. ఆస్పత్రి వర్గాల సమాచారం ప్రకారం.. సోనియా గాంధీకి సీనియర్ పల్మనాలజిస్ట్ పర్యవేక్షణలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో నెలకొన్న తీవ్ర వాయు కాలుష్యం కారణంగానే సోనియా గాంధీకి ఈ అనారోగ్యం ఏర్పడినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కాలుష్య స్థాయిలు పెరగడంతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు సోనియాగాంధీకి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా వైద్యులు గమనిస్తున్నట్లు సమాచారం. కాగా గతంలోనూ సోనియాగాంధీ పలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే.

# యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం

ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్



**హైదరాబాద్, జనవరి 6:** ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలంగాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. డిజిటల్ డిపాజిట్ల పేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.

# హైదరాబాద్‌లో ఈగిల్ టీమ్ దాడులు

10 కిలోల గంజాయిని స్వాధీనం

**హైదరాబాద్, జనవరి 6:** డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు చర్యలు చేపడుతున్నప్పటికీ తరచూ ఎక్కడో ఒకచోట డ్రగ్స్ కలకలం రేపుతూనే ఉన్నాయి. పోలీసులు ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ హైదరాబాద్ లో డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. హైదరాబాద్ లో ఈగల్ ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. నేచర్ క్యూర్ హాస్పిటల్ రైల్వే స్టేషన్ దగ్గర రూ. ఐదు లక్షల విలువజేసే 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రగ్స్ సప్లై చేస్తున్న మైనర్ ను అరెస్ట్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న మైనర్ బాలుడు ముంబై డ్రగ్ సిండికేటర్లకు డ్రగ్ ట్రాన్స్పోర్టర్ గా పని చేస్తున్నట్లు గుర్తించారు పోలీసులు. ఆర్థికంగా బలహీనుడైన బాలుడిని వినియోగించుకొని ముంబై ముఠా డ్రగ్స్ దందా చేస్తున్నట్లు తెలిపారు పోలీసులు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి తరలిస్తుండగా పక్కా సమాచారంతో తనిఖీలు నిర్వహించిన పోలీసులు మైనర్ ను అదుపులోకి తీసుకున్నారు. 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని మైనర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు అతన్ని ఎస్ఆర్ నగర్ పోలీసులకు అప్పగించారు. ఆఖా చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఎస్ఆర్ నగర్ పోలీసులు. పరారీలో ఉన్న ముంబై డ్రగ్ సరఫరాదారుల కోసం ఈగల్ టీం గాలింపు చేపట్టింది .

# టికెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు



**హైదరాబాద్, జనవరి 6 :** సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# అత్తమీది కోపం.. దుత్త మీద.!

## ఆర్టీఐ అడిగితే బెదిరింపులా..?




- దరఖాస్తుదారుకి 'డ్రగ్ ఇన్స్పెక్టర్' ఫోన్ కాల్.!
- వార్తా కథనంపై అసహనం.. డిఫమేషన్ కేసు బెదిరింపు
- దరఖాస్తుదారుడినే టార్గెట్..
- బ్లడ్ బ్యాంకుల నివేదికలు ఇవ్వకుండా దారి మళ్లింపు
- ఆర్టీఐ చట్టానికి తూట్లు పొడుస్తున్నారనే విమర్శలు

**కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఓ వింతైన ఘటన చోటుచేసుకుంది.ఓ అధికారిణి అసహనంతో 'అత్తమీది కోపాన్ని..దుత్త మీద చూపినట్టు'.. ఓ పత్రికలో వార్త వస్తే..ఆ వార్తకు కారణమైన 'ఆర్టీఐ దరఖాస్తు దారుడికి' ఫోన్ చేసి బెదిరించిన వైనం ఇప్పుడు చర్చానీయాంశమైంది.ఏకంగా అతనిపై సమాచారం అడిగినందుకు 'డిఫమేషన్ కేసు' వేస్తానని బెదిరించడం హాట్ టాపిక్ గా మారింది.!**

**-నేటి సాక్షి - కరీంనగర్**

### డిఫమేషన్ కేసు వేస్తా..

కరీంనగర్ జిల్లాలో బ్లడ్ బ్యాంకుల నియంత్రణపై ఆర్టీఐ దరఖాస్తు దాఖలు చేసిన వ్యక్తికి డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి చెందిన డ్రగ్ ఇన్స్పెక్టర్ ఫోన్ చేసి డిఫమేషన్ కేసు వేస్తానంటూ బెదిరించిన ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రజా సమాచారం కోరినంత మాత్రాన బెదిరింపులు ఎదుర్కొవాల్సి వస్తోందని, ఇది ఆర్టీఐ ఉద్దేశ్యానికే విరుద్ధమని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో నెలవారీ నివేదికలు తమ వద్ద లేవని చెప్పి, దరఖాస్తుదారుడిని బ్లడ్ బ్యాంకుల వద్దకు పంపడం చట్టవిరుద్ధమనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

### వార్త కథనంపై అసహనం.. బెదిరింపు కాల్

డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి చెందిన ఒక డ్రగ్ ఇన్స్పెక్టర్, తనపై వచ్చిన వార్తను తట్టుకోలేక ఆర్టీఐ దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి డిఫమేషన్ కేసు వేస్తా అంటూ బెదిరించిన ఘటన చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అంశంపై వార్త ఒక పత్రికలో ప్రచురితమైంది. అయితే ఆ వార్తను రాసిన జర్నలిస్ట్ను కాకుండా, సమాచార హక్కు చట్టం ప్రకారం వివరాలు కోరిన దరఖాస్తుదారుడినే లక్ష్యంగా చేసుకుని ఫోన్ చేయడం అధికారుల ధోరణిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఆర్టీఐ చట్టం ప్రకారం ప్రజా సమాచారాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి.

### దరఖాస్తుదారుడికి డిఫమేషన్ హెచ్చరికలు.

దీనిపై వార్త వెలువడగానే, చట్టబద్ధంగా ప్రశ్నలు అడిగిన వ్యక్తిని బెదిరించడం ఆర్టీఐ యాక్ట్ ఉద్దేశ్యానికి విరుద్ధంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బెదిరింపులకు గురైన దరఖాస్తుదారుడు, ఏమైనా అభ్యంతరాలు ఉంటే చట్టప్రకారం రాతపూర్వకంగా తెలియజేయండి అంటూ స్పష్టంగా సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనను ప్రెస్ స్వేచ్ఛ, సమాచార హక్కుపై పరోక్ష దాడిగా భావిస్తున్నారు. సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి బెదిరింపులు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

### డ్రగ్స్ కంట్రోల్ విభాగంపై అనుమానాలు

ప్రజల ఆరోగ్యానికి కీలకమైన బ్లడ్ బ్యాంకుల నియంత్రణ విషయంలో డ్రగ్స్ కంట్రోల్ అధికారులు ఆర్టీఐ చట్టాన్ని తూట్లు పొడుతున్నట్టు తెలుస్తున్నది. కరీంనగర్ జిల్లాలో దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుకు చట్టవిరుద్ధంగా స్పందించిన వ్యవహారం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. నెలవారీ నివేదికలు తమ వద్ద లేవని డ్రగ్ ఇన్స్పెక్టర్ ఫోన్ కాల్ లో చెప్పడం, నియంత్రణ వ్యవస్థపైనే ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### రికార్డులు లేవా?.. లేక బాధ్యత తప్పించుకోవడమా.?

రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 కింద 2025 నవంబర్ 15న కరీంనగర్ జిల్లా డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి ఆర్టీఐ దరఖాస్తు నెం.53/RTI/SUR/2025 దాఖలైంది. దానికి రికార్డుల్లో ఉండాల్సిన వివరాలు ఇవ్వకుండా, దరఖాస్తుదారుడిని నేరుగా బ్లడ్ బ్యాంకుల వద్దకు వెళ్లాలని సూచించడం చట్ట విరుద్ధమనే చెప్పవచ్చు. సంబంధిత అధికారికి దరఖాస్తును బదిలీ చేయాల్సిన బాధ్యతను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ నిర్వర్తించలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### సమాచారం ఇవ్వకుండా దారి మళ్లింపు

ప్రైవేట్ సంస్థలే కాకుండా ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులకు సంబంధించిన సమాచారం కూడా ఇవ్వకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. బ్లడ్ బ్యాంకులకు లైసెన్సులు జారీ చేయడం, తనిఖీలు నిర్వహించడం డ్రగ్స్ కంట్రోల్ విభాగం అధికార పరిధిలోనే ఉండగా, నివేదికలు లేవనడం విరుద్ధ వాదనగా మారింది. ఈ వ్యవహారం ఆర్టీఐ చట్టం సెక్షన్ 6(1), 7(1), 6(3)లకు స్పష్టంగా విరుద్ధమని న్యాయవర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. సెక్షన్ 6(3)ను విస్మరించిన.. ప్రభుత్వ బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు, సరఫరా లాంటి అత్యంత కీలక అంశాలపై నిర్లక్ష్యం ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిర్లక్ష్యంతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులకు మొదటి అప్పీల్ దాఖలైనట్లు సమాచారం. బాధ్యులపై చర్యలు తీసుకుని, కోరిన సమాచారాన్ని రికార్డులతో సహా ప్రజలకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత ఉన్నతాధికారులు ఎవరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో.!?

# ఉపాధి కోసం ఊరు వదిలి.! ఊపిరి వదిలి.. శ్మశానం చేరి.!!





**ఉపాధి కోసం ఉన్న ఊరిని..ఎన్నో ఆశలతో కన్నవారిని..కట్టుకున్న భార్య-పిల్లలను వదిలి కానరాని గల్ఫ్ దేశం వెళ్లిండు.! పని చేసుకుంటూ ఉండగానే 'గుండెపోటు' వచ్చి ఊపిరి వదిలేశాడు. ఊపిరి లేని తను పుట్టినూరికి శవమై శవపేటికలో శ్మశానం చేరాడు. విషాదమేంటంటే.. కళ్లల్లో పెట్టుకుని కనిపెంచుకున్న తల్లిదండ్రులు కడసారి చూసేందుకు ధైర్యం చాలక కన్నీరుమున్నీరయ్యారు.**

**- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)**



### కొద్ది గంటల క్రితమే..కట్టుకున్నోడి మరణవార్త

గల్ఫ్ దేశమైన సౌదీలో పనిచేస్తున్న చోటే గుండెపో టుతో మృతి చెందిన జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన గల్ఫ్ కార్మికుడి మృతదేహం 15 రోజుల నిరీక్షణ అనంతరం మంగళవారం ఇంటికి చేరింది. దీంతో కుటుంబస భ్యుల రోదనలు మిన్నంటాయి. ఇందులో కంటతడి పెట్టించిన విషయమేంటంటే..తన భర్త సౌదీలో మరణించాడన్న 'గుండె'పగిలే వార్తను అతని భార్యకు కొన్ని గంటల ముందు చెప్పడంతో ఆమె 'గుండే ఆగినంత' పనైంది.! తల్లిదండ్రులకు.. కుటుంబ సభ్యులకు..వాడకట్టు వాళ్లందరికీ 15 రోజుల క్రితమే తెలిసింది. దీంతో 'అతని మృతదేహాన్ని' ఇంటికి రప్పించేందుకు నానా తంటాలు పడ్డారు.

### తప్పనిసరి పరిస్థితుల్లో..సౌదీకీ.!

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పట్టణానంలోని శ్రీనివాస రోడ్డుకు చెందిన బెజ్జారపు రవికిషోర్ (51) ఎలక్ట్రిషియన్ గా ఇంటివద్దనే పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఆయనకు భార్య లావణ్య, కుమారుడు, కూతురు ఉన్నారు. ఆదాయం కుటుంబ పోషణకు సరి పోకపోవడంతో.. తప్పనిసరి పరిస్థితుల్లో గల్ఫ్ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో పదేళ్ల క్రితం సౌదీ అరేబియాలోని దమ్మామ్ సిటీలో కూలీ పని కోసం వలస వెళ్లాడు. ప్రతి రెండేళ్లకోసారి కోరుట్లకి వచ్చి వెళ్లేవాడు.తన సంపాదనతో ఉన్నంతలో కూతురుకు పెళ్లి సైతం చేశాడు. చివరగా 14 నెలల క్రితం సెలవుపై ఇంటికి వచ్చి వెళ్ళాడు. ప్రతి రోజూ ఇంటికి ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో మాట్లాడేవాడు. గత డిసెంబర్ 23న ఇంటికి ఫోన్ చేసి కుటుంబ సభ్యులతో చివరిగా మాట్లాడాడు. తాను బాగానే ఉన్నట్లు వారితో చెప్పినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఇంతలో హఠాత్తుగా అదే రోజు రవికిషోర్ పని చేసే చోటనే గుండెపోటుకు గురై కుప్పకూలిపోయాడని.. హాస్పిటల్'కు తీసుకెళ్లగా చెక్ చేసిన వైద్యులు అప్పటికే రవికిషోర్ చనిపోయాడని చెప్పారని కుటుంబం సభ్యులకు సమాచారం అందింది. దీంతో రవికిషోర్ కుటుంబంలో విషాదం నెలకొంది. చివరి చూపు కోసం మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావాలని కుటుంబ సభ్యులు సౌదీలో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమ సంఘాన్ని' సంప్రదించారు. దీంతో కోరుట్లకు చెందిన మృతుడి తమ్ముడు మారుతి, గల్ఫ్ కార్మిక సంఘం నాయకుడు మహమ్మద్ ఫరూక్ మృతదేహాన్ని ఇండియాకు పంపించేందుకు కృషి చేశారు. దీంతో రవి కిషోర్ చనిపోయి 15 రోజుల అనంతరం మృతదేహం సోమవారం రాత్రి హైదరాబాద్ కు రాగా, అక్కడి నుంచి కోరుట్లకు మంగళవారం తరలించారు.

### ఆత్మీయుల మధ్య ఆఖరీ సఫర్

ఇంటికి చేరిన రవికిషోర్ మృతదేహం ఉన్న శవపేటికను..సరాసరి 'వైకుంఠరథం'లో పెట్టి శ్మశానానికి తరలించారు. అతని శవం వచ్చిందని తెలిసి కుటుంబ సభ్యులు.. చుట్టాలు..మిత్రులు.. ఆత్మీయులు పెద్ద ఎత్తున తరలివచ్చి 'ఆఖరీ సఫర్'లో పాల్గొన్నారు.నిన్న-మొన్నటి వరకు అందరితో ఆత్మీయంగా పలకరించే రవికిషోర్ మనమధ్య ఇక ఉండడని తెలిసి కన్నీరుమున్నీరయ్యారు.








# 'నయా' సర్పంచ్.. నయా 'ట్రెండ్'.!

## 'అక్రమ సంపాదన' కోసం అడ్డదారులు



### గ్రామాభివృద్ధి పేరిట 'ఇసుక' బుక్కుతడు.!

- ఊరి అవసరాల కోసమేనంటూ 'గుట్ట'నే మింగుతున్నడు.!
- రైతులకు మేలు పేరిట 'మాటు కాలువ' ఖతం.!
- 'కర్నాల కుంట' తవ్వేసి 'మన్ను' తినేసిన మహానుభావుడు.!
- కల్లూరు సర్పంచ్ భర్త చిట్నేని రమేష్ అక్రమాలు ఎన్నెన్నో.!
- గెలిచిన నెలకే అడ్డగోలు సంపాదన
- వాగులో ఇసుక తవ్వి రవాణా.. గ్రామస్తులు పట్టుకుని అధికారులకు సమాచారం
- జేసీబీ, ట్రాక్టర్ సీజ్..నెలకే ఇలా అయితే..ఇక వచ్చే
- ఐదేళ్ల టార్గెట్ ఎంతనో మరి.? అంటూ స్థానికుల ఆగ్రహం



**ఎన్నికల హామీలు తుంగలో తొక్కేసి.. అక్రమ సంపాదనకు దారులు వెదుక్కున్నాడు ఆ సర్పంచ్.! అక్రమ సంపాదన' కోసం 'అడ్డదారులు' తొక్కి అడ్డంగా దొరికిపోయి ఇజ్జద్దీసుకున్నాడు.గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామంటూ కల్లిబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకుని తీరా గెలిచాక అడ్డగోలు సంపాదనపై దృష్టి సారిస్తున్నారు కొందరు ప్రజాప్రతినిధులు. ఆ క్రమంలో కోరుట్ల మండలంలోని కల్లూరు సర్పంచ్ లత భర్త చిట్నేని రమేష్ ఆగడాలకు అడ్డూ అదుపులేకుండా పోతుందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. సర్పంచ్ పీఠమెక్కిన నెల రోజులకే అక్రమ సంపాదనపై కన్నేశారంటే వారి అడ్డగోలు సంపాదన లెక్కలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి కుర్చీ ఎక్కిన నెల రోజులకే అరాచకాలకు తెర లేపారంటే... మరి రానున్న ఐదేళ్లల్లో వారి టార్గెట్ ఏ రేంజ్ లో ఉంటుందో అనేది చర్చానీయాంశమైంది. గ్రామానికి కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడమే గాకుండా గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటామని ఎన్నికల్లో హామీలిచ్చి గెలిచిన కల్లూరు సర్పంచ్ లత భర్త చిట్నేని రమేష్ ఎన్నుకున్న గ్రామస్తులకే అడ్డంగా దొరికిపోయిన వైనం చర్చానీయాంశమైంది.!**

-నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### 'రెడ్ హ్యాండెడ్'గా పట్టుబడ్డ సర్పంచ్ జెసిబి-ట్రాక్టర్లు

కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామ సర్పంచ్ లత భర్త చిట్నేని రమేష్, నిన్న-మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో గ్రామాభివృద్ధి కోసం ఎన్నో హామీలిచ్చి కుర్చీ ఎక్కిన నెల రోజులకే.. అక్రమ ఇసుక, మొరం రవాణాకు తెగబడ్డాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సొంత జేసీబీలు, ట్రాక్టర్లతో వాగులు, గుట్టలు తవ్వుతూ అడ్డదారుల్లో దందా చేస్తున్న రమేష్‌ను 'రెడ్ హ్యాండెడ్'గా గ్రామస్తులు పట్టుకుని అధికారులకు పట్టించారు.సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు స్పందించి జేసీబీ, ట్రాక్టర్ సీజ్ చేశారు. ఐదేళ్ల పదవీకాలంలో ఇంకెంత లూటీ జరుగుతుందోనని స్థానికుల ఆందోళన చెందుతున్నారు.



### సర్పంచ్ గారి అక్రమాలు ఎన్నెన్నో..

వాగులో నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న చిట్నేని రమేష్ లీలల్లో భాగంగా మరికొన్నింటినీ బయటపెట్టారు కొందరు స్థానికులు. ఒక్క వాగులోంచి ఇసుకనే గాకుండా రెండు సొంత జేసీబీలతో..ఊరి పక్కనే ఉన్న 'పొట్టి గుట్ట'కూ పొతంబెట్టాడు.గుట్టను తను ఓ పద్ధతిగా..ఊరోళ్ల అవసరాల కోసమేనంటూ తవ్వుతూ తనకు సంబంధించిన 8 ట్రాక్టర్లతో మొరం రవాణా చేస్తున్నాడని చిట్నేని రమేష్ అరాచకాలను ఎండగట్టారు.ఈ నేపథ్యంలోనే అక్రమ ఇసుక..మొరం రవాణా చేస్తున్న ట్రాక్టర్ లను అడ్డుకుని అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించి వారు పట్టుకున్న వాహనాలను సీజ్ చేశారు.నెంబర్ ప్లేట్ కూడా లేని ద్విచక్రవాహనంపై తిరుగుతూ.. అక్రమార్జనకు తెగబడుతున్నాడని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. సర్పంచ్ ఫ్యామిలీ అడ్డగోలు.. స్థానికుల గుసగుసలు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటారనుకుంటే... సర్పంచ్ ఫ్యామిలీ మొత్తం ఊరినే కబళించేటట్లు ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.



### 'మాటు కాలువ మాయం'.!

ఊరి చివర ఉండే వాగు నుంచి ఊర కుంటలోకి నీటి మళ్లించడానికి ప్రాణాధారమైన 'మాటు కాలువ' నిర్మాణానికి ఊరోళ్ళు రూ.2 లక్షలిస్తే మింగి కూసున్నడని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కాలీవలో పేరుకుపోయిన పూడిక..చెత్త-చెదారం..మొక్కలు..చెట్టు..తొలగించి..అక్కడక్కడా గండ్లుపడ్డ చోట పూడ్చి కాలువ మరమ్మతులు చేస్తాడనుకుంటే పూడ్చేశాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.సొంతంగా ఉన్న రెండు జెసిబిల సాయంతో సాయపడతాడనుకుంటే..సొంతం నాకేస్తున్నడని ఆరోపిస్తున్నారు.

### ఊరికి ఉన్న మూడు చెరువులనూ నాశనంబట్టిస్తున్నాడంట.!

కల్లూరు గ్రామానికి 'ఊరకుంట'..'పాలకుంట'..'కర్నాలకుంట' అనే మూడు చెరువులున్నాయి.దురదృష్టవశాత్తు ఈ మూడు చెరువులూ 'నయా సర్పంచ్ భర్త' ధన దాహానికి బలైనట్టు పేర్కొంటున్నారు.'పాలకుంట'లో ఉన్న చేపలను పట్టుకునేందుకు ఊరిమీదికి రూ.20,000 మాత్రమే ఇచ్చి రూ.1,60,000 లకు కోరుట్ల వారికి అమ్ముకున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక 'ఊరకుంట'లోని చేపలను అమ్ముకునేందుకు ఊరి మీదకు రూ.2,00,000 ఇచ్చి రూ.3,15,000 లకు అమ్ముకున్నాడని ఆరోపిస్తున్నారు.ఇక ముచ్చటగా మూడోదైన 'కర్నాలకుంట'ను ట్రాక్టర్ల కొద్దీ మట్టిని జెసిబిలతో తవ్వీతవ్వీ ప్రమాదకరంగా మార్చేశాడని మండిపడుతున్నారు.రైతులు ప్రతీ యేటా చెరువులో పేరుకున్న సారవంతమైన పూడిక మట్టిని తీసుకెళ్లి పంటపొలాల్లోకి ఎరువులాగా పోసుకుంటారు.దీంతో..ఈయన దాన్ని తనకు అనుకూలంగా మార్చుకుని వందలకొద్దీ ట్రాక్టర్ల మట్టిని తవ్వి సొమ్ముచేసుకున్నాడని ఆరోపణలు వచ్చాయి. తవ్వీతవ్వీ చెరువును లోతైన బావిగా మార్చేశాడంటున్నారు.ఇలా చేయడం వల్ల చెరువులో దిగిన బర్లు చనిపోవడంతో పాటు ఇద్దరు మనుషులు కూడా చనిపోయారంటున్నారు.అదేవిధంగా వాహనాలు కూడా బోల్తాపడుతున్నాయని పేర్కొంటున్నారు.గత 2025 లో యూసుఫ్ నగర్ నుంచి వడ్ల లోడ్ తో వస్తున్న కోరుట్ల మాజీ కౌన్సిలర్ అన్వర్ కు చెందిన ఐచర్ వ్యాన్ ఇదే చెరువులో బోల్తాపడిందని గుర్తుచేశారు. ఇలా.. చెరువులు.. కుంటలు.. కాలువలు.. వాగులు.. గుట్టలు.. ఖతంబట్టిస్తూ అడ్డగోలుగా సంపాదించడానికేనా అతని భార్యని సర్పంచ్'గా ఎన్నుకుందని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు.అతను ఏ ఎండకు ఆ గొడుగు పట్టే రకమని..ఎంపిటీసీగా గెలిపిస్తే బిఆర్ఎస్ పార్టీలో ఉన్నారని.. ఇప్పుడు సర్పంచ్ గా అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాడని..అతను ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలమలోకి మారతాడని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇతను ఇప్పుడే ఇలా ఉంటే..రానున్న ఐదేళ్లలో ఇంకెన్ని అక్రమాలకు పాల్పడతాడో ఇక ఆ దేవుడికే తెలియాలని కల్లూరు గ్రామస్తులు అనుమానిస్తున్నారు.!



# ఫామ్ కోసం కోహ్లీ గట్టిగా పోరాడాల్సింది

## భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి వైదొలగడంపై భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ నిరాశ, విచారం వ్యక్తం చేశాడు. కింగ్ కోహ్లీ రెడ్ బాల్ ్రీర్?కు ముందుగానే ముగింపు పలకడానికి బదులుగా, తన ఫామ్?ను తిరిగి పొందడానికి మరింత గట్టిగా పోరాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఫ్యాబ్ ఫోర్?లోని జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ వంటి బ్యాటర్లు టెస్టుల్లో రాణిస్తున్న సమయంలో కోహ్లీ ఆ ఫార్మాట్?కు దూరం కావడం బాధగా ఉందన్నాడు. ఈ మేరకు టెస్టు క్రిట్?కు విరాట్ కోహ్లీ గుడ్ బై చెప్పడం గురించి తన అభిప్రాయాలను తెలియజేస్తూ ఇన్?స్టాలో సంజయ్ మంజ్రేకర్ ఓ వీడియోను షేర్ చేశారు. టెస్టు క్రిట్?లో ఇంగ్లాండ్ ప్లేయర్ జో రూట్ రోజురోజుకు సరికొత్త శిఖరాలు అందుకుంటున్నాడని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. ఈ నేపథ్యంలో తన మనసు మాత్రం విరాట్ కోహ్లీ వెంటే పరుగులు తీస్తోందన్నాడు. విరాట్ చాలా ముందుగానే టెస్టులకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. రిటైర్ అవ్వడానికి ఐదేళ్ల ముందు నుంచి అతడు సరైన ఫామ్ లేక ఇబ్బంది పడ్డాడని గుర్తు చేసుకున్నాడు. అయినా సరే పట్టువీడకుండా ఆడాడని, గత ఐదేళ్లలో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 31గా ఉందని వెల్లడించాడు. అలాంటపుడు తన లోపాలు సరిచేసుకుని ముందుకు సాగాల్సిందిపోయి టెస్టు క్రిట్ నుంచి రిటైర్ కావడం దురదృష్టకరమన్నాడు. జో రూట్, స్టీవ్ స్మిత్, కేన్ విలియమ్సన్ టెస్టు క్రికెట్‌లో మరింత గొప్పగా పేరు తెచ్చుకుంటూ ఉంటే కోహ్లీ మాత్రం ఇలా చేయడం విచారకరమని పేర్కొన్నాడు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డే ఫార్మాట్లో మాత్రం విరాట్ కొనసాగుతున్నాడని, ఆ నిర్ణయం తనను తీవ్రంగా నిరాశపర్చిందని సంజయ్ మంజ్రేకర్ తెలిపాడు. cవిరాట్ కోహ్లీ అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటిస్తే బాగుండేది. కానీ అతడు టాప్ ఆర్డర్ బ్యాటర్‌కు ఎంతో సులువైన వన్డేలలో మాత్రం కొనసాగాలనే నిర్ణయించుకున్నాడు. ఈ నిర్ణయం నన్ను నిరాశకు గురిచేసింది. టెస్టు, టీ20 క్రిట్ ఈ రెండు బ్యాటర్‌కు భిన్నమైన సవాళ్లను ఇస్తాయి. టెస్టు క్రిట్ ఓ ఆటగాడిని ఎల్లప్పుడూ పరీక్షిస్తుంటుంది. కానీ కోహ్లీ దానినే వదిలేయడం గమనార్హం. బాగా ఫిట్‌గా ఉండి కూడా ఇంకొన్నాళ్లు పోరాడకుండా కోహ్లీ టెస్టు ఫార్మాట్‌ను వదిలిలేశాడు. ఒకవేళ కోహ్లీని ఒక సిరీస్ నుంచి తప్పిస్తే ఫస్ట్ క్లాస్ క్రిట్ ఆడాల్సింది. ఆ తర్వాత మళ్లీ టెస్టుల్లోకి రీఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నించాల్సింది.c అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవలే టీమ్ఇండియా మాజీ ఆటగాడు నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. దేవుడు తనకు వరం ప్రసాదించి ఏదైనా కోరుకోమంటే కోహ్లీ తన రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకోని టెస్టు క్రిట్ ఆడేలా చేయమని అడుగుతానని చెప్పాడు. 1.5 బిలియన్ల జనాభా ఉన్న దేశానికి ఇంతకంటే ఆనందాన్ని ఏదీ ఇవ్వదన్నాడు. 20 ఏళ్ల యువకుడిలా విరాట్ ఫిట్ నెస్ ఉందని, అతడు 24 క్యారెట్ల గోల్డ్ అని కొనియాడాడు. ఈ మేరకు ఇన్?స్టా పోస్టులో రాసుకొచ్చాడు.ప్రస్తుతం కింగ్ కోహ్లీ వన్డే ఫార్మాట్?లో మాత్రమే కొనసాగుతున్నాడు. టీ20, టెస్టు ఫార్మాట్లకు గుడ్ బై చెప్పేశాడు. కోహ్లీ 123 టెస్టు మ్యాచ్‌లలో (210 ఇన్నింగ్స్ లు) 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలతో 9230 పరుగులు చేశాడు. 2019 చివరి నాటికి కోహ్లీ బ్యాటింగ్ యావరేజ్ 54.97 ఉండగా, రిటైర్మెంట్ అయిననాటికి 46.85కి పడిపోయింది.గత ఐదేళ్లుగా టెస్ట్ క్రిట్‌లో కోహ్లీ పేలవ ఫామ్?తో సతమతమయ్యాడు. 2021 నుంచి విరాట్ తాను ఆడిన 39 టెస్టు మ్యాచ్‌లలో (69 ఇన్నింగ్స్ లు) 30.72 సగటుతో 2028 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, తొమ్మిది అర్ధ సెంచరీలు ఉన్నాయి. బౌలర్లు ఆఫ్ స్టంప్?కు వెలుపల బంతులు వేసి కోహ్లీ బలహీనతను ఉపయోగించుకుని ఎక్కువసార్లు ఔట్ చేశారు. గత ఐదేళ్లలో కోహ్లీని ఎక్కువ సార్లు (5) ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఔట్ చేశాడు. ఆస్ట్రేలియాతో జరిగిన తన చివరి సిరీస్‌లో కోహ్లీ తొమ్మిది ఇన్నింగ్స్‌లలో కేవలం 190 పరుగులు మాత్రమే చేశాడు.

# గిల్, సూర్య, యశస్వి జైస్వాల్ అట్టర్ ఫ్లాప్!

ప్రతిష్ఠాత్మక విజయ్ హాజరే ట్రోఫీ 2025 టోర్నీఅబశ్రీశ్రీలో బరిలోకి దిగిన భారత వన్డే ్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 సారథి సూర్యకుమార్ యాదవ్, ఓపెనర్ యశస్వి జైస్వాల్ తీవ్రంగా నిరాశపర్చారు. మంగళవారం జరిగిన ఐదో రౌండ్ విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌ల్లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. 12 బంతుల్లో 11 పరుగులే చేసి వెనుదిరిగాడు. గోవాతో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ తరఫున బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్.. తీవ్రంగా నిరాశపరిచాడు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు అతని వైఫల్యం ఆందోళన కలిగిస్తోంది. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అనంతరం శుభ్‌మన్ గిల్ ఒక్క చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌లో మెడనొప్పికి గురైన అతను.., టీ20తో పాటు వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. విజయ్ హజారేతోనే రీఎంట్రీ ఇచ్చిన గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు.హిమాచల్ ప్రదేశ్‌తో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై తరఫున బరిలోకి దిగిన యశస్వి జైస్వాల్(15), సూర్యకుమార్ యాదవ్(24) విఫలమయ్యారు. గాయం తర్వాత బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్(82) మాత్రం టీ20 తరహా బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహించిన అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. హైదరాబాద్ తరఫున బరిలోకి దిగిన మహమ్మద్ సిరాజ్(4/58) నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో నిప్పులు చెరిగాడు. ఈ మ్యాచ్‌లోనే మహమ్మద్ షమీ(3/70) మూడు వికెట్లు పడగొట్టాడు. సిరాజ్, గిల్, శ్రేయస్, జైస్వాల్.. బుధవారం బరోడాకు వెళ్లనున్నారు. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ నేపథ్యంలో అక్కడ జట్టుతో చేరనున్నారు. న్యూజిలాండ్‌తో తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# ఆంధ్ర మహిళా క్రికెట్‌కు మెంటార్‌గా మిథాలీరాజ్!

## ఏసీఏలో నూతన శకం.. ప్రపంచ స్థాయి ప్రమాణాల దిశగా అడుగులు



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ క్రీడా చరిత్రలో, మరీ ముఖ్యంగా క్రికెట్ రంగంలో ఒక నూతన అధ్యాయం మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) తన రూపురేఖలను మార్చుకుంటూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలను అందుకునే దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం రాష్ట్ర మహిళా క్రికెట్ ముఖచిత్రాన్ని మార్చేయనుంది. భారత మహిళా క్రికెట్ దిగ్గజం, రికార్డుల రారాణి మిథాలీరాజ్‌ను ఆంధ్ర మహిళా క్రికెట్ జట్టుకు మెంటార్‌గా నియమిస్తున్నట్లు ఏసీఏ ప్రకటించింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో ఘనతలు సాధించిన మిథాలీరాజ్ అనుభవం ఆంధ్ర మహిళా క్రికెటర్లకు వెలకట్టలేని ఆస్తి కానుంది. ఆమె మెంటార్‌గా వ్యవహరించడం వల్ల రాష్ట్రంలోని మహిళా క్రీడాకారుల్లో నూతన ఉత్సాహం నిండటమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుందని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ఏసీఏ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

### అంతర్జాతీయ కోచింగ్‌తో..

కేవలం మహిళా క్రికెట్‌కే కాకుండా, పురుషుల క్రికెట్‌కు కూడా ఏసీఏ పెద్దపీట వేసింది. ఆంధ్ర రంజీ, సీనియర్ జట్లకు అంతర్జాతీయ స్థాయి కోచింగ్ మెలకువలు నేర్పించేందుకు న్యూజిలాండ్ మాజీ ఆటగాడు, ప్రముఖ కోచ్ గ్యారీ స్టీడ్‌ను రంగంలోకి దించుతున్నారు. ఒక విదేశీ కోచ్ పర్యవేక్షణలో మన క్రీడాకారులు శిక్షణ పొందడం వల్ల వారి టెక్నిక్ మెరుగుపడి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం లభిస్తుంది. విజయవాడ వేదికగా ఏసీఏ నూతన అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సెక్రటరీ సానా సతీష్ మాట్లాడుతూ.. గత ఏడాది కాలంలో ఏసీఏ సాధించిన ప్రగతిని వివరించారు. మాటలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో మార్పులు చేసి చూపిస్తున్నామన్నారు.

అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికైన విశాఖ స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. కుర్చీలను మార్చడంతో పాటు, ప్రధాన మైదానం తరహాలోనే 'బి-గ్రౌండ్'లో కూడా అత్యాధునిక రెస్ట్ రూమ్స్, ఇతర వసతులు కల్పిస్తున్నారు. మంగళగిరి స్టేడియాన్ని కేవలం క్రికెట్‌కే పరిమితం చేయకుండా, పూర్తి స్థాయి స్పోర్ట్స్ సెంటర్‌గా మార్చడమే లక్ష్యంగా ఏసీఏ పనిచేస్తోంది. బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) ఏ స్థాయిలో శిక్షణ ఇస్తుందో, అదే ప్రమాణాలతో మూలపాడును అభివృద్ధి చేయనున్నారు. కడప స్టేడియంలో క్రీడాకారుల సౌకర్యార్థం ప్రత్యేక గదుల నిర్మాణం చేపడుతున్నారు.

### మహిళా క్రికెటర్లకు పెద్దపీట

మహిళా క్రికెట్‌ను ప్రోత్సహించడంలో ఏసీఏ ముందుంటోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా స్టేడియం రెండు ప్రధాన ద్వారాలకు మహిళా క్రికెటర్ల పేర్లు పెట్టి వారిని గౌరవించారు. త్వరలోనే రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన 'మహిళా క్రికెట్ అకాడమీ'ని ఏర్పాటు చేయనున్నట్లు చిన్ని వెల్లడించారు. గడిచిన ఏడాదిలో ఉమెన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించడం ఏసీఏ సమర్థతకు నిదర్శనంగా నిలిచింది.క్రికెట్‌ను కేవలం నగరాలకే పరిమితం చేయకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచించింది. 'రూరల్ టాలెంట్ సెర్చ్' పేరుతో పల్లెల్లోని ప్రతిభావంతులను గుర్తించి, వారికి ప్రత్యేక కోచింగ్ క్యాంపులు నిర్వహించనున్నారు.

# భారీ ఆధిక్యం దిశగా ఆస్ట్రేలియా!

## సిడ్నీ వేదికగా ఇంగ్లండ్ తో ఆఖరి టెస్ట్ 105 బంతుల్లో ట్రావిస్ హెడ్ సెంచరీ



యాషెస్ సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ ఆధిక్యం దిశగా దూసుకెళ్తోంది. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్(166 బంతుల్లో 24 ఫోర్లు, సిక్స్‌తో 163),్టెన్ స్టీవ్ స్మిత్(205 బంతుల్లో 15 ఫోర్లు, సిక్స్‌తో 129 నాటౌట్) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా 124 ఓవర్లలో 7 వికెట్లకు 518 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్(3/108) మూడు వికెట్లు తీయగా.. బెన్ స్టోక్స్(2/87) రెండు వికెట్లు పడగొట్టాడు. జోష్ టంగ్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ తీసారు. 166/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఓవర్‌నైట్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, నైట్ వాచ్‌మన్ మైకేల్ నేసర్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. 105 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్న ట్రావిస్ హెడ్.. నేసర్‌తో కలిసి మూడో వికెట్‌కు 72 పరుగులు జోడించాడు.నేసర్‌ను కార్స్ ఔట్ చేయగా..్రీర్‌లో లాస్ట్ టెస్ట్ ఆడుతున్న ఉస్మాన్ ఖవాజా(17) ఫుల్‌టాస్ బాల్‌కు వెనుదిరిగాడు. డబుల్ సెంచరీ దిశగా సాగిన ట్రావిస్ హెడ్‌ను బెతెల్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. స్టీవ్ స్మిత్ 166 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఉస్మాన్ ఖవాజా(17), అలెక్స్ క్యారీ(16), కామెరూన్ గ్రీన్(37) విఫలమవ్వగా.. బ్యూ వెబ్‌స్టర్(58 బంతుల్లో 4 ఫోర్లతో 42)తో కలిసి మరో వికెట్ పడకుండా స్మిత్ మూడో రోజు ఆటను ముగించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 384 పరుగులకు ఆలౌటైంది. జోరూట్(242 బంతుల్లో 15 ఫోర్లతో 160) భారీ శతకంతో చెలరేగగా.. హ్యారీ బ్రూక్(97 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 84) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో మైకేల్ నేజర్(4/60) నాలుగు వికెట్లు తీయగా.. మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. కామెరూన్ గ్రీన్, మార్నస్ లబుషేన్ చెరో వికెట్ తీసారు. నాలుగో రోజు ఆట మ్యాచ్ గమనాన్ని నిర్దేశించనుంది. ఇంగ్లండ్ కూడా ధీటుగా బదులిస్తే ఈ మ్యాచ్ డ్రా అవుతుంది. లేదంటే ఆసీస్‌కు విజయవకాశాలు మెరుగవుతాయి.

# దుమ్మురేపిన శ్రేయస్ అయ్యర్..

టీమిండియా వన్డే వైస్ ్టెన్ శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. ప్రాణాంతక గాయం తర్వాత బరిలోకి దిగిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ , ఎలైట్ గ్రూప్-సీలో భాగంగా జైపూర్ వేదికగా హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ ముంబై తరఫున బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముంబైకి సారథ్యం వహిస్తున్న అయ్యర్.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ వచ్చి టీ20 తరహాలో ఆడాడు. 53 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82 పరుగులతో రాణించాడు. క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగి తృటిలో సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. వర్షం అంతరాయ కలిగించిన ఈ మ్యాచ్‌ను అంపైర్లు 33 ఓవర్లకు కుదించారు. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 33 ఓవర్లలో 9 వికెట్లకు 299 పరుగుల భారీ లక్ష్యన్ని నమోదు చేసింది. అయ్యర్‌తో పాటు ముషీర్ ఖాన్(51 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 73) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఈ ప్రదర్శనతో శ్రేయస్ అయ్యర్ ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఆస్ట్రేలియా పర్యటనలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అతని పక్కటెముకల కింద ఉన్న ప్లీహానికి తీవ్ర గాయం కావడం, అంతర్గత రక్త స్రావం కావడంతో అయ్యర్‌ను ఐసీయూకి తరలించి చికిత్స అందించిన సంగతి తెలిసిందే. భారత ఫిజియోల అప్రమత్తతతో ప్రాణాంతక గాయం నుంచి అయ్యర్ బయటపడ్డాడు. గత మూడు నెలలుగా ఇంటికే పరిమితమైన అయ్యర్.. ఇటీవలే బెంగళూరులోని సెంట్రల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీఓఈ)లో చేరి రిహాబిలిటేషన్ తీసుకున్నాడు. సీఓఈలో ఇప్పటికే తన తొలి 50 ఓవర్ల రిటర్న్ టు ప్లే మ్యాచ్ ఆడిన అయ్యర్.. రెండో రిటర్న్ టు ప్లే మ్యాచ్‌గా విజయ్ హజారే ట్రోఫీ బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో రాణించడంతో అతని ఫిట్‌నెస్‌కు క్లియరెన్స్ లభించనుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌అబశ్రీశ్రీకు శ్రేయస్ అయ్యర్అబశ్రీశ్రీను ఎంపిక చేసిన సెలెక్టర్లు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని పేర్కొన్నారు. తాజా ప్రదర్శనతో అయ్యర్ అంతర్జాతీయ రీఎంట్రీకి మార్గం సుగుమమైంది. తొలి వన్డే జనవరి 11న వడోదర, రెండో వన్డే జనవరి 14న రాజ్‌కోట్ వేదికగా, మూడో వన్డే జనవరి 18న ఇండోర్‌లో జరగనుంది.

# బీసీసీఐకి నష్టమా లేక ఐసీసీకి నష్టమా?

టీ20 వరల్డ్ కప్ 2026లో తమ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల నిర్వహించాలని బంగ్లాదేశ్ కోరుకుంటోంది. భద్రతా కారణాలను చూపుతూ బంగ్లాదేశ్ క్రిట్ బోర్డు తమ జట్టును భారత్‌కు పంపడానికి నిరాకరించింది. పాకిస్థాన్ మ్యాచ్‌లు ఇప్పటికే శ్రీలంకలో జరగనున్నాయి. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కూడా ఆతిథ్య దేశమైన భారత్‌లో జరగకపోతే, బీసీసీఐకి ఏదైనా నష్టం జరుగుతుందా? ముందుగా, టీ20 వరల్డ్ కప్ 2026 అనేది ఒక ఐసీసీ ఈవెంట్ అని అర్థం చేసుకోవడం ముఖ్యం. అంతర్జాతీయ క్రిట్ కౌన్సిల్ నిర్వహించే ఈవెంట్‌లో టిక్కెట్లు, స్పాన్సర్‌షిప్, బ్రాడ్‌కాస్ట్ నుంచి వచ్చే ఆదాయం నేరుగా బీసీసీఐకి వెళ్లదు, అది వరల్డ్ కప్ ఆతిథ్య దేశమైనప్పటికీ. ఈవెంట్ నుంచి వచ్చే ఆదాయాన్ని ఐసీసీ బిజినెస్ కార్పొరేషన్ చూసుకుంటుంది. ఆతిథ్య బోర్డు, అంటే బీసీసీఐ పాత్ర టీ20 వరల్డ్ కప్ నిర్వహణ, కార్యకలాపాల వరకు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ద్వారా బీసీసీఐ ఆదాయం మ్యాచ్ డే సర్ప్లస్, స్పాన్సర్‌షిప్ నుంచి వస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లను భారత్‌కు వెలుపల షిఫ్ట్ చేస్తే, బీసీసీఐ ఆదాయంపై పెద్దగా ప్రభావం ఉండదు. బీసీసీఐకి నష్టం జరిగినా, అది మ్యాచ్ డే-ఎకనామిక్స్‌కు మాత్రమే పరిమితం అవుతుంది. టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ఇప్పటికే విడుదలైనందున, ఆటగాళ్లు, కోచింగ్, ఇతర సహాయక సిబ్బందితో సహా ఇతర అధికారుల బస, విమాన బుకింగ్‌లు ముందే జరుగుతాయి. ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ మ్యాచ్‌లు కోల్‌కతా, ముంబైలో జరగాల్సి ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ మ్యాచ్‌లు షిఫ్ట్ అయితే, అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆటగాళ్లు, ఇతర సిబ్బందికి హోటల్ బుకింగ్, విమాన ప్రయాణం వంటి ఖర్చులను ఐసీసీ భరిస్తుంది. అందువల్ల, బంగ్లాదేశ్ మ్యాచ్‌లు భారత్‌కు వెలుపల షిఫ్ట్ అయితే, వారితో ఆడే జట్ల ఆటగాళ్లు కూడా వేరే వేదికలకు ప్రయాణించాల్సి ఉంటుంది. దీనివల్ల కొంతవరకు ఐసీసీ ఖర్చు పెరగవచ్చు, కానీ బీసీసీఐ లేదా ఆ దేశ క్రిట్ బోర్డుకు కాదు. టీ20 వరల్డ్ కప్ 2026 ప్రస్తుత షెడ్యూల్ ప్రకారం, బంగ్లాదేశ్ గ్రూప్ జలో ఇంగ్లాండ్, ఇటలీ, నేపాల్, వెస్టిండీస్‌తో ఉంది. బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచ్‌ను ఫిబ్రవరి 7న వెస్టిండీస్‌తో ఆడనుంది.





# ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన



రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయి-ంలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

## నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.



'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.

## నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు

### రూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి


# ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.. నాచే సాంగ్




రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు. ఈ నిర్ణయం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. సంక్రాంతి రేసులో ప్రభాస్ ఈసారి ఎలాంటి మ్యాజిక్ చూపిస్తాడో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# టాక్సిక్‌లో రుక్మిణీ వసంత్

యశ్ హీరోగా మలయాళ దర్శకురాలు గీతూమోహన్‌దాస్ 'టాక్సిక్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' అనేది ట్యాగ్ లైన్. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో రుక్మిణి వసంత్ ఉన్నట్లు టీమ్ ప్రకటించింది. ఇందులో ఆమె మెలిసా అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. మోడ్రన్ డ్రెస్‌లో పబ్‌లో నడుస్తూ రుక్మిణి కనిపిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో ముగ్గురు హీరోయిన్‌ల లుక్‌ను విడుదల చేశారు. ఇప్పుడు రుక్మిణి కూడా అందులో ఉన్నట్లు అధికారికమైంది. దీంతో ఇందులో నలుగురు హీరోయిన్స్ అయ్యారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో అలరించనున్నారు. చిన్నారుల కోసం ఎన్నో కథలు తెరకెక్కాయని, ఇది పెద్దలకు సందేశమిచ్చే చిత్రమని యశ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది మార్చి 19న ప్రేక్షకుల ముందుకురానుంది.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 966605221**

# నెట్ బాల్ పోటీలకు గురుకులం క్రీడాకారుడు



**నేటి సాక్షి (రిపోర్టర్ ఇమామ్ సాబ్):** ఈనెల 08 నుండి 12 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని వీర తార్ సీనియర్ సెకండరీ స్కూల్ చూతన్, బరామారి లో జరిగే 69వ జాతీయస్థాయి ఎస్‌జి ఎఫ్ 17సంవత్సరాల లోపు బాలుర నెట్ బాల్ పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో పదవ తరగతి చదువుతున్న హరీష్ రాష్ట్ర 17 సంవత్సరాల లోపు బాలుర నెట్ బాల్ జట్టుకు ప్రాతినిధ్యం వహించుటకు ఎంపికయ్యారు. ఈ క్రీడాకారులు గత నెలలో నల్లగొండ జిల్లా హాలియాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టుకు (సెకండ్ రన్నర్ ఆఫ్ మూడవ మూడవ బహుమతి (బ్రాంచ్ మెడల్) సంపాదించుటలో కీలక భూమిక ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ బోలోర జట్టుకు ప్రాతినిధ్యం వహించుటకు ఎంపికయ్యారు అని ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు వీరి ఎంపిక పట్ల కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్ పిఈటి ఆంజనేయులు హౌస్ మాస్టర్ తిమ్మప్ప, సంజీవ్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

# మహిళలకు సిలిండర్ల పంపిణీ

పి.జ్యోతి.....




**నేటి సాక్షి నారాయణపేట( రిపోర్టర్ ఇమామ్ సాబ్):** ప్రధానమంత్రి ఉజ్వల పథకం ద్వారా అర్హులందరికీ ఉచితంగా సిలిండర్లను ధన్వాడ గ్రామ సర్పంచ్ జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం నాడు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భారతి,తిమ్మయ్య, ఆంజనేయులు,హరికృష్ణ, ఉదయభాను, శ్రీనివాస్ గౌడ్, మల్లయ్య,నరసింహులు, సుధాకర్ రెడ్డి,లక్ష్మన్న, విష్ణువర్ధన్ రెడ్డి,కురుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.

# నూతన నియామకాలకు దరఖాస్తులు




**నేటి సాక్షి కరీంనగర్:** డీసీసీ, కరీంనగర్ సిటీ కాంగ్రెస్‌తో పాటు వివిధ నామినేటెడ్ పోస్టుల కోసం మంగళవారం ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవుల్లో న్యాయం చేస్తామని పీసీసీ ప్రతినిధులు నమిండ్ల శ్రీనివాస్, గౌస్‌పాషా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్‌కుమార్ తెలిపారు. సీనియర్ నాయకుడు గడ్డం విలాస్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు దరఖాస్తులను సమర్పించారు.

# చెత్తాచెదారం తొలగింపు



**నేటి సాక్షి నారాయణపేట(రిపోర్టర్ ఇమామ్ సాబ్):** మరికల్ మండల కేంద్రంలోని ఎస్సీ వాడ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల దగ్గర చెత్తాచెదారం ఎక్కువగా ఉండడం వల్ల పాఠశాల ఆవరణంలోనికి పాములు ఎక్కువగా వస్తున్నాయని గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్యకి పాఠశాల ఉపాధ్యాయురాలు తెలియజేయడం వల్ల మంగళవారం నాడు వెంటనే స్పందించి అక్కడ ఉన్నటువంటి చెత్తాచెదారాలు చెట్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు బెలగుంది వీరన్న, పట్టణ అధ్యక్షుడు హరీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రామకృష్ణారెడ్డి, తిరుమలయ్య, సీమ గోపాల్, గోవర్ధన్, ట్రైసన్ రఘు, సంజీవరెడ్డి, బొంత మొగులయ్య, బాలకృష్ణారెడ్డి, మొగులప్ప, కురుమయ్య, పరుశురాం, ఎస్సీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కన్న బిడ్డలను చంపిన కసాయి తండ్రి

- భార్య కాపురానికి రాలేదంటూ....
- తీలేరు గ్రామంలో విషాదఛాయలు.....





**నేటి సాక్షి (రిపోర్టర్ ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో కన్న తండ్రి కన్న బిడ్డలను చంపి కోయిల్ సాగర్ కాల్వలో పడవేసిన సంఘటన మంగళవారం నాడు తెల్లవారుజామున నారాయణపేట జిల్లాలోని తీలేరు గ్రామంలో చోటుచేసుకుంది. మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి, ఎస్సై రాములు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తీలేరు గ్రామానికి చెందిన శివరాం అనే వ్యక్తి తన భార్య కాపురానికి రాలేదని మనస్థాపానికి గురైన తనకున్న ఇద్దరు పిల్లలు రిత్విక(9), చైతన్య(6) లను మంగళవారం నాడు తెల్లవారుజామున తండ్రి శివరాం చంపి కోయిల్ సాగర్ కాల్వలో పడవేయడం జరిగింది... తండ్రి శివరాం గుళికల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నానికి ప్రయత్నించాడు. గ్రామస్తులు మరికల్ పోలీసులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. కోయిల్ సాగర్ కాల్వలో పడిఉన్న చిన్నారుల మృతదేహాలను బయటకు తీయడం జరిగిందన్నారు. తండ్రి శివరాం గుళికల మందులు తాగడంతో పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి108లో తరలించినట్లు ఎస్సై వివరించారు. ఈ సంఘటనతో తీలేరు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ముసాయిదా జాబితాను సవరించండి




**నేటిసాక్షి, కరీంనగర్:** నగరపాలిక, పురపాలిక ముసాయిదా ఓటర్ల జాబితాను సవరించాలని ఏఐఎఫ్‌బీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మంగళవారం అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేకు వినతిపత్రం అందించారు. జాబితాలో దొంగ ఓట్లు, చనిపోయిన వారిని గుర్తించి తొలగించాలని, అలాగే ఒకేఇంటిపై నమోదైన 10 నుంచి 30 వరకు ఓట్లను సమగ్రంగా పరిశీలించాలని వారు కోరారు. జాబితా అభ్యంతరాలపై నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్, చొప్పదండి, జమ్మికుంట, హుజూరాబాద్ ముసాయిదా ఓటరు జాబితాలు తప్పులతడకలుగా ఉన్నాయన్నారు. చాలాచోట్ల రెండుసార్లు పేర్లు రావడం, దొంగ ఓట్లు, చనిపోయిన వారిని తొలగించలేదన్నారు. ఈ విధంగా ముందుకు వెళ్తే రిజర్వేషన్లలో ప్రభావం చూపుతుందని, ఒక డివిజన్‌లోని ఓటర్లు వేరే డివిజన్లలో వచ్చారని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు డివిజన్లలో వచ్చారని తెలిపారు. ముఖ్యంగా బొమ్మకల్‌లోని మెడికల్ కాలేజి, రేకుర్తి లయోలా స్కూల్, కొత్తపల్లి, తీగలగుట్టపల్లి, కరీంనగర్ రూరల్, ప్రైవేటు హాస్టళ్లలో ఎక్కువగా దొంగ ఓట్లు నమోదవడానికి అవకాశముందన్నారు.

# ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీ





**నేటి సాక్షి,చెన్నూరు టౌన్:** చెన్నూరు మండలం లోని చెన్నూరు పట్టణంలో ఉన్నా ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి ఈ .సురేఖ మండల ప్రత్యేక అధికారి (డిపిఓ) వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో చెన్నూరు మండలంలోని సుద్దాల , అంగ్రేజ్ పల్లి ఆస్నాద్ , చెన్నూరు, పలు గ్రామాలలోని ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీ చేస్తు ఇందులో భాగంగా పలు దుకాణాల యొక్క రికార్డులు, స్టాక్ బోర్డులు ఎరువుల నిల్వ గోదాములు, స్టాక్ రిజిస్టర్లు వాటికి సంబంధించిన రసీదు బుక్కులను తనిఖీ చేస్తు అధిక ధరలకు ఎరువులు అమ్మినచో కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు చెన్నూరు మండలంలోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులకు యూరియా అందించడంలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు జిల్లా వ్యవసాయ అధికారి ఈ సురేఖతో పాటుఈ కార్యక్రమంలో (డిపిఓ) మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు ఎంపీఓ అజ్మత్ అలీ, మండల వ్యవసాయ అధికారి యామిని పాల్గొనడం జరిగింది

# రాష్ట్ర ఎస్సీ కమిషన్‌ను కలిసిన స్టార్ కృష్ణ



**నేటి సాక్షి తిరుపతి :** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ను మంగళవారం ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ మెంబర్ అంబేద్కర్ స్టార్ కృష్ణ, ప్రెసిడెంట్ రాజ్యలక్ష్మి, జనరల్ సెక్రెటరీ ఏ.వి.రాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టార్ కృష్ణ మాట్లాడుతూ ఇప్పటికీ సమాజంలో ఎస్సీ లపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి మరింత కఠినతరమైన చట్టాలు తీసుకొనివచ్చి, ఖచ్చితంగా అమలు జరిగేటట్లు చూడాలని కోరారు. ప్రెసిడెంట్ రాజ్యలక్ష్మి, జనరల్ సెక్రెటరీ ఏ.వి.రాజు మాట్లాడుతూ ఆర్టీసీ ఎస్సీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఒక సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కోరగా అందుకు చైర్మన్ జవహర్ గారు సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా త్వరలో సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.వి.రావు, అడిషనల్ జెనరల్ సెక్రటరీ ఆర్ ఎస్ రావు, సీనియర్ నాయకుడు శాంసన్, ట్రెజరర్ కోటయ్య,ప్రచార కార్యదర్శి అనిల్,తిరుపతి జిల్లా నాయకులు అంజప్పా, వాసు , పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కడప ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ పైడి.చంద్రశేఖర్ ని కూడా శాలువాతో సత్కరించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు

నేటి సాక్షి
కరీంనగర్ | బుధవారం 07 జనవరి 2026

# ఏఐఎంఐఎం నూతన కమిటీ

- **పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్.**




**నేటి సాక్షి:** వికారాబాద్ పట్టణంలో నూతన ఏ ఐ ఏం ఐ ఏం పార్టీ కమిటీ ఏర్పాటు సందర్భంగా

వికారాబాద్ AIMIM పార్టీ ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాద్ ఆదేశానుసరం AIMIM వికారాబాద్ పట్టణ కమిటీని AIMIM వికారాబాద్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ఏర్పాటు చేసారు. ఈ కమిటీకి జాయింట్ సెక్రటరీలుగా మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ మొహియుద్దీన్, షేక్ జలీల్, మహమ్మద్ నవాజ్ షరీఫ్, షేరు ఖాన్ ఎన్నుకోబడ్డారు. ట్రెజరర్ గా మహమ్మద్ ఇమ్రాన్, కమిటీ సభ్యులుగా మహమ్మద్ జాంగిర్, మహమ్మద్ సిరాజ్, అమీర్ ఖాన్, ఎజాజ్ ఖాన్, మహమ్మద్ ముజామిల్, యూత్ విభాగానికి మహమ్మద్ షేహ్‌భాజ్ ఖాన్, మహమ్మద్ ముజాహిద్ లను ఎన్నుకొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఏఐఎంఐఎం పార్టీ తరపున పోటీ చేసే సభ్యులను ఎంపిక చేయడంలో ఈ కమిటీ కీలకపాత్ర వహిస్తుందని... పదిమంది కౌన్సిలర్లను గెలిపించుకోవడమే లక్ష్యంగా ఈ కమిటీ కార్యాచరణ ఉంటుందని పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్ తెలిపారు. అనంతరం ఆలంపల్లి కొత్తగాడి ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. అలంపల్లి ఉర్దూ మీడియం పాఠశాలలో టాయిలెట్స్, డైనింగ్ హాల్ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలపడంతో ఈ సమస్యను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మహిళా కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలి.




- **అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చెయ్యాలి.**
- **బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ ని బలోపేతం చెయ్యాలి.**
- **జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి.**

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో మహిళా కాంగ్రెస్ ముఖ్య పాత్ర పోషించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు, చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా ప్రతి మున్సిపాలిటీలో ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం కు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ గారు హాజరై, జిల్లలో మహిళా కాంగ్రెస్ కార్యక్రమల పనితీరు, భవిష్యత్ కార్యాచరణ, మున్సిపల్ ఎన్నికల్లో మహిళా కాంగ్రెస్ పాత్ర, సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం తదితర అంశాలపై సమావేశం లో చర్చించగా, అధ్యక్షురాలు విజయలక్ష్మి నివేదిక సమర్పించి, వివరించారు. అనంతరం విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు మహిళలు, యువతులకు ప్రియదర్శిని ఉడాన్ పథకంలో భాగంగా సానిటరీ న్యాప్ కిన్స్ పంపిణి చేయడంతో పాటు మహిళా ఆరోగ్యం, మహిళలకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమలను సైతం వివరించమని తెలిపారు. మహిళా కాంగ్రెస్ బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నామని పట్టణ, మండలం కమిటీలా సమన్వయముతో క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ బలోపేతం కు చర్యలు గైకొంటున్నామన్నమని ఆమె తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం లో మున్సిపల్ ఎన్నికల నగారా మోగే పరిస్థితి లో ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జగిత్యాల జిల్లాలో మహిళా కార్యాచరణ సిద్ధం చేసి, ప్రణాళికతో ముందుకు సాగే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు, ప్రతి మున్సిపల్ లో చైర్మన్ పీఠం కైవసమే లక్ష్యంగా సమిష్టిగా ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశ పెడుతుందని, మహిళా అభ్యున్నతి ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంకు అండగా నిలిచి, మున్సిపల్ ఎన్నికల్లో ఓటు రూపంగా ప్రజలు తమ మద్దతును తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట సుబ్బమ్మ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జగిత్యాల పట్టణ ప్రెసిడెంట్, పిప్పరి అనిత, కోరుట్ల టౌన్ ప్రెసిడెంట్ కవిత, మెట్ పెల్లి టౌన్ ప్రెసిడెంట్ హరిత,అల్లాల సరిత, పద్మ సింగరావ్, తాటిపర్తి హరిత రెడ్డి, చరిష్మా రెడ్డి, వల్లెపు రేణుక, రూప తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత పై వ్యాసరచన పోటీలు







**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్లేట్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు మంగళవారం నాడు రోడ్డు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వివరాల్లోకెళ్తే జగిత్యాల ఆర్టీవో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, హెల్మెట్ ధరించడం,జీబ్రా క్రాసింగ్ నియమాలను ఫాలో అవ్వడం,అధిక వేగంతో దూసుకెల్లడం లాంటివి చేయవద్దని తెలిపారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు భద్రత నియమాలపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రమీల, అసిస్టెంట్ వెహికల్ మోటార్ ఇన్స్పెక్టర్ రియాజ్, పోలీస్ అధికారులు పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి,డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,రాజ్యలక్ష్మి రెడ్డి,ప్రిన్సిపల్ స్వప్న ఇన్చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసీ జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీ

- **కన్వీనర్ గా మహంకాళి రాజన్న**

**నేటి సాక్షి (పూరెళ్ల బాపు):** జగిత్యాల జిల్లా ఓసి జేఏసీ కో ఆర్డినేషన్ కమిటీని ఓసి జేఏసీ సామాజిక సమాఖ్య సంఘాల జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి నియామకం చేశారు. కో ఆర్డినేషన్ కమిటీ జగిత్యాల జిల్లా కన్వీనర్ గా మహంకాళి రాజన్న, జిల్లా కో కన్వీనర్లుగా వెలమ, రెడ్డి, బ్రాహ్మణ, వైశ్య సంఘాల జిల్లా అధ్యక్షులైన అయిల్నేని సాగర్ రావు, కోప్పెర వెంకట్ రెడ్డి, మోతే ఉమాపతి శర్మ, మైలారపు లింబాద్రిలను నియమించినట్లు కిషన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే జిల్లా కో కన్వీనర్లుగా సిరిసిల్ల శ్రీనివాస్,గడ్డం భాస్కర్ రెడ్డి, చీటి శిరీషా రావు,సిరిసిల్ల రాజేందర్ శర్మ, పుల్లూరి సత్యనారాయణ, దన్నపనేని వేణుగోపాల్ రావు, దేవరశెట్టి జనార్దన్, మందల గోపాల్ రెడ్డి,ఊటూరి నవీన్, బోయినిపెల్లి శ్రీధర్ రావు,బండారి చంద్రశేఖర్, ఇమ్మనేని ప్రశాంత్ రావు,అయిల్నేని వెంకటేశ్వర్ రావు, నమిలకొండ సాకేత, అయిల్నేని స్వప్న, నాగిశెట్టి అపర్ణ, ఉటూరి హరిత,నాగిరెడ్డి రజిత తదితరులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఓసిల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయడానికి ఈ కమిటీ ఓసి బంధువులందరిని సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని కిషన్ రెడ్డి సూచించారు. ఈనెల 11 వరంగల్ లో ఓసిల సింహ గర్జన పేరిట నిర్వహించనున్న బహిరంగ సభకు జగిత్యాల జిల్లానుండి పెద్ద సంఖ్యలో ఓసిలు హాజరు కావాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.



# దిమ్మెను కూల్చడం హేయమైన చర్య




**నేటి. సాక్షి:** చిలుకూరు మండలంలోని కొండాపురం గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ దిమ్మెను కూల్చి వేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలనీ బిఆర్ ఎస్ మండల కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ మండల అధ్యక్షుడు, కార్యదర్శి జానకి రామాచారి, రాంబాబు, మాజీ జడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, కోప్షన్ స్క్ జానిమియా, బెల్లంకొండ ఆంజనేయ, తాళ్లూరి శ్రీనివాస్, పల్లా రంగయ్య, వేనేపల్లి ఉపేందర్, బాలాజీ,నాగరాజు, రాఘవేంద్ర,వెంకన్న, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు విచారణ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి:** స్థానిక హైస్కూల్ వీధిలోని చర్చి పక్కన గల గంగాధరం. పెయింట్ వ్యాపారిపై పెద్ద కొండా మరి కి చెందిన .శ్రీదేవి ఆమె అల్లుడు రాజేష్ రెడ్డి .చిన్న కొండా మరి ఆటో డ్రైవర్ చంగల్రాయప్పలు. దాడి చేసి పెయింట్ డబ్బాలు తీసుకొని వెళ్లడమే కాకుండా దుకాణాన్ని మూసివేసి తాళాలు .వేశారు ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం. విధితమే ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లి డిఎస్పి మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకున్నారు .బాధితుని కలసి వివరాలను అడిగి తెలుసుకున్నారు దుకాణం లోపల బయట పరిశీలించారు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ఎవరికైనా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్. ఎస్ఐ నాగేశ్వరరావు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రం తనిఖీ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చిత్తూరు డిఎంహెచ్వో సుధారాణి. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని లద్దిగం ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అయితే స్థలం ఇంకా అందుబాటులో లేక పోయిందన్నారు .ఈ మేరకు స్థలం కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక ఇస్తున్నట్లు వివరించారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన వైద్యాధికారి సక్రమంగా విధులు కు హాజరు కాలేదని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ఈ సంజీవినిపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని ఇంట్లోంచి ఉచితంగా వైద్యం పొందడానికి ప్రభుత్వం .ఈ సంజీవని పథకం రూపొందించింది అన్నారు ఈ మేరకు జిల్లాలో అందరూ సంజీవినిపై శిక్షణ తీసుకున్నారని జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మోనా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలి



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** గ్రామీణ పారిశుద్ధంపై దృష్టి సారించాలని ఎంపీడీవో . లీలా మాధవి .అన్నారు స్వర్ణాంధ్ర సత్యాంధ్ర లో భాగంగా మండలంలోని ఆరు పంచాయతీలకు తోపుడుబండ్లను అందించారు గ్రీన్ అంబాసిడర్లు తోపుడు బండ్లను ఉపయోగించి .తడి చెత్త పొడి చెత్త సేకరించాలని అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలు పయనించేలా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడాకారులకు జెర్సీ ఆవిష్కరణ

**క్రీడాకారులకు స్పాన్సర్ చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రికి వాలి డైరెక్టర్ నిజాం**

**విద్యార్థినీ విద్యార్థులకు జెర్సీ పంపిణీ**



**నేటి సాక్షి,బాపట్ల జిల్లా :** ఆంధ్రప్రదేశ్ నుంచి సబ్ జూనియర్స్ ఖోఖో నేషనల్ కు సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు ఈనెల 10 నుంచి 14 తేదీలలో గుజరాత్ లోని సూరత్ నగరంలో జరగనున్న పోటీలకు వెళుతున్న విద్యార్థులకు, బాపట్ల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు,రికీ వాలీ డైరెక్టర్ సయ్యద్ నిజాం జెర్సీలను, ఆర్థిక సహాయం స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తమ ప్రియతమ నాయకుడు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా విద్యార్థినీ విద్యార్థులకు బహుకరించడం జరిగింది. తమకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా జెర్సీలు బహూకరించడం, తమకు అండగా ఉంటున్న నిజాం కు విద్యార్థిని విద్యార్థులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, బాపట్ల నియోజకవర్గం టిడిపి పరిశీలకుడు సాంబిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**నేటి సాక్షి తొగుట జనవరి 06:** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకాంంతో, కాన్గల్ గ్రామానికి చెందిన మరుపల్లి స్వామి గౌడ్ రూ.27,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయ సీఎంఆర్ ఎఫ్ చెక్కు మంజూరైంది. ఈ సందర్భంగా నేడు స్వామి గౌడ్ ఆ చెక్కును అందజేయడం జరిగింది. అనారోగ్యం / కష్టకాలంలో ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చొరవ తీసుకున్న మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు స్వామి గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందించే ఎంపీ కృషితో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారికి సహాయం అందుతుండటం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ కార్యక్రమాలు పార్టీలకు అతీతంగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తొగుట మండల ఉపాధ్యక్షులు మూడికే స్వామియాదవ్ , మండల దళిత మోర్చ అధ్యక్షులు మాదారం ప్రవీణ్ కాన్గల్ బూత్ అధ్యక్షులు మాధవరెడ్డిగారి సుభాష్ రెడ్డి మరియు మారుపల్లి నాగరాజుగౌడ్ మరియు పార్టీ సీనియర్ నాయకులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్ గౌరనీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లెర్నింగ్ స్టడీ పుస్తకాల పంపిణీ



**నేటిసాక్షి, కరీంనగర్:** గంగాధర మండలం గర్శకుర్తి కాపువాడ ఎంపీపీఎస్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులకు ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ పుస్తకాలను ఉపాధ్యాయుడు కోట శ్యామ్‌కుమార్ మంగళవారం ఉచితంగా అందజేశారు. మార్చి 2026లో పరీక్ష నిర్వహించనుండగా, విద్యార్థుల సాధన కోసం పుస్తకాలను పంపిణీ చేశారు. ఉచితంగా పుస్తకాలను అందజేసిన శ్యామ్‌కుమార్‌ను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, తల్లిదండ్రులు అభినందించారు.

## సత్తా చాటిన సెవెన్ హిల్స్ ఫార్మసి విద్యార్థులు




**నేటి సాక్షి తిరుపతి రామచంద్రాపురం:** ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జీఎసి ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డు ప్రదానోత్సవాలు మంగళవారం తిరుపతి మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ వృత్తి విద్యా కోర్సుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా అవార్డులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మండలం వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసికి చెందిన విద్యార్థులు తమ విద్యా ప్రతిభాతో ప్రత్యేక గుర్తింపు పొందడం గమనార్హం బి ఫార్మసీ విభాగంలో సాయి హరిప్రియ , కీర్తన, ఫార్మసీ విభాగంలో వర్షి, సౌమ్య, యం ఫార్మసీ విభాగంలో రోహిణి, ఆకాష్ చంద్ర, రెడ్డి నవీన, శోభన లిఖితారెడ్డి, హారికా, ప్రతిభా అవార్డులను కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులను అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం నిరంజన్ బాబు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అవార్డు గ్రహీతలను అభినందించారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మల్లయ్య



**నేటి సాక్షి (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని మైలారం గ్రామం లో బల్ల కనకయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని కోరుకుంటూ వారి కుటుంబానికి అండగా ఉంటామా ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గువ్వ శ్రీనివాస్ గట్టు నాగయ్య గువ్వ కనకయ్య గువ్వ నరసయ్య రంగన్న వేణి కుమార్ కూన ఎల్లయ్య బోయిన్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు

## విశ్వప్రసాద్‌కు ఘన సన్మానం



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు రూప్‌నార్ రమేష్ గారి ఆధ్వర్యంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ గారిని ఆసిఫాబాద్‌లోని ఆయన నివాసంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు హాజరై విశ్వప్రసాద్ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన రాజకీయ జీవితంలో చేసిన సేవలను కొనియాడుతూ, సమాజానికి చేసిన కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాసాదే చరణ్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి కిరణ్, జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్, ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల కార్యదర్శి కమ్మల వెంకన్న, మాజీ ఎంపీటీసీ మేకర్తి కాశన్న,ఎలాగల మహేష్, షబ్బీర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# మిరప పంట పొలాల పరిశీలన



- హార్టికల్చర్ అధికారి నసీమా
- పంట అధిక దిగుబడులపై రైతులకు సూచనలు

**నేటిసాక్షి, మిర్యాలగూడ** రైతులు సాగు చేస్తున్న మిరప, మిర్చి పంటల్లో అధిక దిగుబడులు పొందుటకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హార్టికల్చర్ అధికారి నసీమా అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలంలోని కల్లెపల్లి గ్రామంలో మంగళవారం రైతులతో కలసి హార్టికల్చర్ అధికారి నసీమా మిర్చి పంట పొలాలలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మిరప పంటలో ప్రధానంగా తామర పురుగు, రైజోక్టోనియా వంటి తెగులు వ్యాపిస్తుందని, కావున యాజమాన్య పద్ధతులు పాటించడం వలన, వాటిని నివారించవచ్చని తెలిపారు. తామర పురుగులను తట్టుకోగలిగే అందుబాటులో ఉన్న పంటల రకాలు సాగు చేయాలని,అంతర కృషి చేయడం ద్వారా మట్టిలోని కోశస్థ దశలను నివారించవచ్చని, మొక్కజొన్న, జొన్న మరియు బొబ్బెరను అంతర పంటగా వేసుకోవాలని సూచించారు. పచికారి పురుగు మందులను పిచికారి చేయకుండా, బదులుగా మొక్క ఆధారిత పురుగుమందులను ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి గ్రామ సర్పంచ్ రజితమల్లు నాయక్, మరియు రైతులు ధరావత్ మాలు, సక్రు ఏఈఓ ప్రియాంక, ఫీల్డ్ అసిస్టెంట్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సులు



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్:** తిర్యాణి మండలంలోని TGTWURJC (గర్ల్స్) స్కూల్, గంబీరావుపేట గ్రామ అంగన్వాడీ కేంద్రం, MPUPS పాఠశాలలలో బాలబాలికలకు భరోసా టీం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించబడినవి. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, చిత్తరంజన్ ఎఎస్పీ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భరోసా టీం ఇంచార్జ్ మహిళా ఎస్ఐ తిరుమల గారు మాట్లాడుతూ, భరోసా సెంటర్లు బాలబాలికలకు మహిళలకు ఎలాంటి సహాయాన్ని అందిస్తాయో వివరించారు. అత్యాచార బాధితులకు భరోసా సెంటర్ అండగా ఉంటుందని, అక్కడ బాధితులకు అందించే వైద్య, న్యాయ, కౌన్సెలింగ్ సేవలపై అవగాహన కల్పించారు. అనంతరం భరోసా లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ, బాలికలకు సేఫ్ టచ్ – అన్‌సేఫ్ టచ్, పోక్సో చట్టం, పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షలు, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ప్రస్తుత సమాజ పరిస్థితులపై జాగ్రత్తగా ఉండటం ఎంత ముఖ్యమో వివరించారు. అలాగే మొబైల్ ఫోన్ల వినియోగంలో ఉన్న లాభాలు– నష్టాలు, ముఖ్యంగా ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను ఉపయోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే ముందు ఆలోచన అవసరమని సూచించారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీంలు మరియు భరోసా సెంటర్లు నిరంతరం పనిచేస్తున్నాయని, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. అలాగే భరోసా హెల్ప్‌లైన్ నెంబర్: 8712670561 ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు భరోసా టీం సభ్యులు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్‌లో ఉచిత వైద్య శిబిరం



**నేటి సాక్షి తిరుపతి, రామచంద్రాపురం:** తిరుపతి జిల్లా వడమాల పేట మండలం ఓబిఆర్ కండ్రిగ గ్రామంలో సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సంయుక్తంగా నిర్వహించిన గ్లోబల్ విజన్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ సొసైటీ సహకారం మెండుగా అందించారు ఈ వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన వారే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు పాల్గొన్నారు పాల్గొన్న వారికి సాధారణ వైద్య పరీక్షలు, ఆరోగ్య స్కానింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద సలహాలు అందించారు వైద్య శిబిరాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ వైద్య సేవలు తీసుకున్నారు అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ యం నిరంజన్ బాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజలకు సాధారణ వైద్య పరీక్షలతో పాటు రక్తపోటు, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందించారు

# స్థానిక ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

- మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్....రెడ్డి

**నేటి సాక్షి,(రిపోర్టర్ ఇమామ్ సబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని గతం నెలలో జరిగిన స్థానిక ఎన్నికల్లో పోటీచేసిన సర్పంచ్, గ్రామ వార్డు సభ్యుల ఎన్నికల ఖర్చుల రసీదులతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 27 వరకు నివేదికలను అందజేయాలని మరికల్ మండల అధికారి జి .రామ్ గోపాల్ తెలిపారు. మంగళవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన సర్పంచులు, ఓడిన సర్పంచులు, అదేవిధంగా గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు ఖర్చు చేసినా మసీదులతో పాటు పూర్తి వివరాల నివేదికలను ఈనెల 27 వరకు అందజేయాలన్నారు. లేనియెడల ఖర్చు చేసిన పూర్తి వివరాలను ఇవ్వకపోతే ఏ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత మూడు సంవత్సరాల వరకు కోల్పోతారని ఆయన హెచ్చరించారు. మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన గెలిచిన సర్పంచులు ఓడిన సర్పంచులు, గెలిచిన వార్డు సభ్యులు ఓడిన వార్డు సభ్యులు తప్పనిసరిగా ఖర్చుల వివరాల పూర్తి వివరాలను మరికల్ ఎంపిడిఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన వివరించారు.



# పీఎస్ సైబర్ వారియర్ ను అభినందించిన ఎస్పీ

**నేటి సాక్షి వికారాబాద్:** సైబర్ నేరాల నియంత్రణలో బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ శ్రీమతి షికా గోయల్, గార్ల చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం నగదు బహుమతిని అందుకున్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయం తో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# చారిత్రక నగరంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు
- ప్రధాన జంక్షన్ల అభివృద్ధికి ప్రణాళికలు
- ట్రాఫిక్ సమస్యలు లేకుండా రీ-డిజైన్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా:** బాపట్ల పట్టణాన్ని ఒక చారిత్రక, సుందర నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాన కూడళ్లలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. మంగళవారం ఆయన బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ సీఐ రాంబాబు, మున్సిపల్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన కూడళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గడియార స్తంభం, పాత బస్టాండ్, చిలు రోడ్ పరిశీలన ఎమ్మెల్యే పట్టణంలోని అత్యంత కీలకమైన గడియార స్తంభం (క్లాక్ టవర్) సెంటర్, పాత బస్టాండ్, చిలు రోడ్ (చీరాల రోడ్డు) జంక్షన్లను సందర్శించి, విగ్రహాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన పట్టణ సుందరీకరణ పనులకు ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

### ట్రాఫిక్‌కు ఆటంకం లేకుండా అభివృద్ధి

విగ్రహాల ఏర్పాటు వల్ల వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా, రహదారి వెడల్పును దృష్టిలో ఉంచుకుని జంక్షన్లను రీ-డిజైన్ చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. విగ్రహాల చుట్టూ గ్రీనరీ, అత్యాధునిక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రజలు కూర్చునేలా చిన్నపాటి ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించాలని సూచించారు.

### పట్టణానికి సరికొత్త రూపు

కేవలం విగ్రహాల ఏర్పాటుతోనే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం, ఫుట్‌పాత్‌ల నిర్మాణం ద్వారా ప్రధాన రహదారులకు సరికొత్త రూపు తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్‌కు దిశానిర్దేశం చేశారు.

### యువతకు స్ఫూర్తి

"మన చరిత్రను, సంస్కృతిని కాపాడిన మహనీయుల విగ్రహాలను పట్టణ నడిబొడ్డున ఏర్పాటు చేయడం ద్వారా నేటి యువతకు వారి ఆశయాలు, త్యాగాలు గుర్తుకొస్తాయి. బాపట్ల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది" అని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూసేకరణ సర్వే వేగవంతం

- పర్చూరు వరకు ఛానల్ పొడిగింపుకు ముమ్మర చర్యలు
- ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక చొరవతో క్షేత్రస్థాయి సర్వే

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు):** పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయనున్న గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు మళ్లీ ఊపందుకున్నాయి. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు విస్తరించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియలో భాగంగా మంగళవారం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, ల్యాండ్ సర్వే విభాగాలకు చెందిన అధికారులు సంయుక్తంగా ఈ సర్వే నిర్వహించారు. ఛానల్ పొడిగింపునకు పర్చూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 51 ఎకరాల భూసేకరణ అవసరం ఉండటంతో, భూముల గుర్తింపు, కొలతలు, యాజమాన్య వివరాల నమోదు ప్రక్రియను అధికారులు ప్రారంభించారు.

### సాగునీటి లభ్యత పెరుగుతుందని అధికారులు వెల్లడి

ఈ ప్రాజెక్టు అమలుతో పర్చూరు ప్రాంతానికి సాగునీటి లభ్యత గణనీయంగా పెరిగి వ్యవసాయాభివృద్ధికి బలమవుతుందని అధికారులు తెలిపారు. భూసేకరణ సర్వే పూర్తయిన అనంతరం గుంటూరు ఛానల్ పొడిగింపు పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

### రైతులకు సాగునీరు - గ్రామాలకు త్రాగునీరు

గుంటూరు ఛానల్ ప్రాజెక్టు పూర్తయితే పర్చూరు నియోజకవర్గంలోని రైతులకు సాగునీటి సమస్యలు పూర్తిగా తీరడమే కాకుండా, సుమారు 50 గ్రామాలకు త్రాగునీటి కొరత కూడా పరిష్కారమవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీని ద్వారా వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు.

### గతంలో నిలిచిన ప్రాజెక్టు

గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో గుంటూరు ఛానల్ పనుల కోసం రూ.274 కోట్లు కేటాయించినప్పటికీ, అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ పనులను రద్దు చేయడంతో ప్రాజెక్టు మధ్యలోనే నిలిచిపోయింది. దీంతో పలు ప్రాంతాల్లో పనులు పూర్తిగా ఆగిపోయాయి.

### కూటమి ప్రభుత్వంతో మళ్లీ ముందుకు

తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి గుంటూరు ఛానల్ పనులను మళ్లీ ప్రారంభించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కూడా కలిసి సమస్యను వివరించారు.



### రూ.100 కోట్లతో భూసేకరణకు శ్రీకారం

దీంతో రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, పొడిగింపు భూసేకరణకు రూ.100 కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిధులతో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తూ ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### పర్చూరుకు సాగునీటి భద్రత

ఈ ప్రాజెక్టు అమలుతో పర్చూరు నియోజకవర్గానికి సాగునీటి భద్రత కలగడంతో పాటు, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్సాహం రానుందని రైతులు, ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమం




- భీమారం మండల కేంద్రం లో విద్యుత్ శాఖ అధ్వర్యంలో

**నేటి సాక్షి-మేడిపెల్లి :** ఈ రోజు విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల ప్రకారం విద్యుత్ శాఖ ఏ.ఈ బి.అశోక్ మన్నెగూడెం వారు భీమారం మండల కేంద్రంలో గ్రామ రైతులు,విద్యుత్ వినియోగదారులతో విద్యుత్ ప్రజా బాట నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ భద్రతల గూర్చి, ప్రభుత్వం అందిస్తున్న 200యూనిట్లు ఉచిత విద్యుత్తు గృహ జ్యోతి పతకం మరియు సోలార్ రూఫ్ టాప్ పతకం గూర్చి వివరించారు..అలాగే ఎటువంటి సమస్యలు ఉన్న తెలియజేయాలని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు టోల్ ఫ్రీ 1912 సదుపాయాన్ని వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఏ.హరిప్రసాద్, అసిస్టెంట్ లైన్ మెన్ సురేష్, భీమారం సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి-సంజీవ్, ఉపసర్పంచ్ పరమేశ్వర్, ప్రజా ప్రతినిధులు చెక్కపల్లి రఘు, పల్లి అర్జున్ రైతులు సురేష్, విశ్వంభర్, రంజిత్ రెడ్డి, శేకర్ రెడ్డి, రాజేష్, వినోద్, గంగారజం, రాజశేఖర్ వినియోగదారులు పాల్గొన్నారు.

# యూరియా గోదాములను పరిశీలించిన కలెక్టర్





- స్టాక్, బుకింగ్ వివరాలు సేకరణ
- యూరియా యాప్ పై రైతుల సమస్యలు స్వీకరణ

**నేటిసాక్షి, మిర్యాలగూడ :** మండల పరిధిలోని అవంతిపురం, శ్రీనివాస్ నగర్, తుంగపహాడ్ లో ఉన్న ధాన్యం, యూరియా గోదాములను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ధాన్య/ఎరువుల నిల్వల వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల దుకాణాలల్లో ఉన్న స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, యూరియా అందుబాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యూరియాను ఎవ్వరైనా డీలర్లు పక్కదారి పట్టించి, రైతులను ఇబ్బదులకు గురి చేస్తే లైసెన్సులు రద్దు చేసి, కఠిన చర్యలు తీసుకుంటాని హెచ్చరించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ, యూరియా యాప్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మరియు మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అధికారులు సైదా నాయక్, తహశీల్దార్, రైతులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్పీని కలిసిన పేట అదనపు కలెక్టర్



**నేటి సాక్షి,నారాయణపేట(రిపోర్టర్ ఇమామ్ సాబ్):** నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఈరోజు నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపిఎస్‌ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీను పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీఐ రాష్ట్ర ప్రతినిధి బృందం రాక

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య




**నేటి సాక్షి జూపాడుబంగ్లా:** జనవరి 8వ తేదీన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, రాయలసీమ లిఫ్ట్ పర్యటన కు సీపీఐ బృందం రాక తోపాటు రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య తో, పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రామాంజనేయులు, రామా నాయుడు, రైతు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి. రామచంద్రయ్య, రాయలసీమ జిల్లాల సిపిఐ కార్యదర్శులు రంగనాయుడు, మురళి, గాలి చంద్ర, గిడ్డయ్య, వీరితోపాటు ముఖ్య నాయకులు హాజరు అవుతున్నారు. లికావున ఈ పర్యటనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సహాయ కార్యదర్శి బాబా ఫక్రుదిన్, కార్యవర్గ సభ్యులు రమేష్ బాబు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాదు, సీనియర్ నాయకులు సంజీవులు నంద్యాలలో మీడియా ద్వారా తెలిపారు

# అదనపు బస్సులకై వినతి

**నేటిసాక్షి (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల కేంద్రానికి అదనపులకై గన్నేరువరం సర్పంచ్ రంగన్న వేణి లచ్చి నర్సు ఆర్టిసి రివిజనల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో గన్నేరువరం గ్రామ సర్పంచ్ రంగనవేని లచ్చి నర్సు ఉప సర్పంచ్ రామంచ స్వామి తిప్పర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# చికిత్స పొందుతూ కసాయి తండ్రి మృతి



**నేటి సాక్షి, నారాయణపేట, ( రిపోర్టర్ ఇమామ్ సాబ్ ),** మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామంలో మంగళవారం నాడు గ్రామానికి చెందిన శివరాములు అనే వ్యక్తి తన సొంత ఇద్దరు పిల్లను చంపి కోయిల్ సాగర్ ప్రాజెక్టు కాలువలో పడవేయడం జరిగింది. తండ్రి శివరాములు గుళికల మందు సేవించి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా చికిత్స నిమిత్తం 108లో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. చికిత్స పొందుతూ శివరాములు మృతి చెందినట్లు తీలేరు గ్రామస్తులు తెలిపారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆటో ట్రాలీ



**నేటి సాక్షి, మానకొండూర్:** మానకొండూరు శివారు సదాశిపల్లి స్టేజి సమీపంలో కరీంనగర్ వరంగల్ రహదారిపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక రైస్ మిల్ ప్రాంతంలో నివాసం ఉంటున్న అల్లం రాజయ్య ఓ రైస్ మిల్ లో హమాలీ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విధులు ముగించుకుని తన ద్విచక్ర వాహనం టీవీఎస్ మోపెడ్ పై ఇంటికి వెళ్తున్న రాజయ్యను కరీంనగర్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ఆటో ట్రాలీ వెనుక వైపు నుంచి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజయ్య తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108 సిబ్బందికి ప్రమాద సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది రాజయ్య ను చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రాజయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**





**నేటి సాక్షి,బాపట్ల జిల్లా,(పి వి పాలెం):** రిజిస్ట్రేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. పిట్టలవానిపాలెం సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై ఆరా తీశారు. మంగళవారం ఆ కార్యాలయంలో జరిగిన ఎనిమిది రిజిస్ట్రేషన్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్‌లో సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించారు. స్లాట్ బుకింగ్, ఆధార్ అనుసంధానంతో డాక్యుమెంట్ల నిక్షిప్తం చేసే ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. భూమి మార్కెట్ ధర, ప్రభుత్వ విలువను తెలుసుకొనేందుకు నిజాంపట్నం మండలం మంచి వచ్చిన శ్రీనివాసరావుతో కలెక్టర్ మాట్లాడారు. ఆముదాలపల్లి గ్రామంలో భూమి మార్కెట్ విలువను తెలుసుకోవడానికి రూ.50లను చలానా కట్టినట్లు కలెక్టర్ కు సదరు వ్యక్తి వివరించారు. చలానా ఆధారంగా ఆన్ లైన్ నుంచి జారీ చేసిన ఆ భూమి మార్కెట్ ధర ప్రక్రియను కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయం పోర్టల్ ద్వారా జరిగే క్రయవిక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సదరు పట్టా భూముల డాక్యుమెంట్ల ధ్రువీకరణ ప్రక్రియ, అమ్మకందారులు, కొనుగోలుదారుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన, వారి వేలి ముద్రలు, ఐరిష్ నిక్షిప్తం చేసే విధానాలను ఆయన పరిశీలించారు. పిట్టలవానిపాలెం మండలంలో 1957 సంవత్సరంలో ఏర్పాటు చేసిన రిజిస్టార్ కార్యాలయం దస్త్రాలను పరిశీలించారు. రిజిస్టార్ కార్యాలయంలో డాక్యుమెంట్లు, నష్ట నిల్వ గదిని ఆయన పరిశీలించారు. 1957-58 సంవత్సరాల నాటి దస్త్రాలను ఆయన పరిశీలించారు. సబ్ రిజిస్టార్ డిప్యూటేషన్ పై వెళ్లినప్పటికీ కార్యాలయం సీనియర్ సహాయకులు పఠాన్ హుస్సేన్ ఖాన్ చేస్తున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా చేరాలని ఆయన పలు సూచనలు చేశారు.ఆయన వెంట పీవీపాలెం తహసీల్దార్ వెంకటేశ్వరావు, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పాఠశాల ఆకస్మిక తనిఖీ

**విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధన ఉండాలి**

**పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**స్కావెంజర్ ను హెచ్చరించిన డిఈఓ**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని ఈదులగూడెం లోని ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి భిక్షపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించాలని, పాఠశాలను బలోపేతం చేయాలని, సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇస్తూ, విద్యార్థులచే సంభాషించి పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్, మధ్యాహ్న భోజన వివరాలు, మౌలిక వసతులను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్ ని మందలిస్తూ, పాఠశాల ఆవరణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్. మంగ్యా నాయక్, టీచర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు గుర్తింపు కల్పిస్తా

- స్థానిక సంస్థ ఎన్నికలకు సంసిద్ధం కావాలి: కార్యకర్తలకు పిలుపు
- పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలే: ప్రభుత్వ విప్ వెల్లడి




**నేటి సాక్షి, తిరుపతి (శ్రీరంగరాజపురం):** పార్టీలో నిబద్ధతతో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా తగిన గుర్తింపు కల్పిస్తానని ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ స్పష్టం చేశారు. మంగళవారం ఎస్ఆర్ పురం మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ కన్వీనర్లకు ఉత్తమ కార్యకర్త అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడమే తన లక్ష్యమని అన్నారు. అవార్డు అందలేదని ఎవరూ అసంతృప్తి చెందవద్దని, పార్టీకి సేవ చేసిన ప్రతి ఒక్కరికీ దశలవారీగా బాధ్యతలు, పదవులు, అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. పార్టీ కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలమని, పట్టుకొమ్మలని పేర్కొన్నారు.

**స్థానిక సంస్థ ఎన్నికలపై దృష్టి**

రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు ఇప్పటి నుంచే కార్యకర్తలంతా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. టిడిపి యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చురుగ్గా వ్యవహరిస్తున్న బూత్ కన్వీనర్లను ప్రత్యేకంగా అభినందించారు.

అనంతరం టిడిపి యాప్‌లో చురుకుగా పనిచేసిన బూత్ కన్వీనర్లకు ఉత్తమ కార్యకర్త అవార్డులను ఎమ్మెల్యే డాక్టర్ థామస్ స్వయంగా ప్రదానం చేశారు.

**ప్రముఖుల హాజరు**

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వామిదాస్, రుద్రయ్య నాయుడు, చంగల్రాయ యాదవ్, మోహన్ మురళి, మండల ప్రధాన కార్యదర్శి కోదండ రెడ్డి వెంకటాచలం, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కుమార్, పాలసముద్రం మండల సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ బాలాజీ నాయుడు, యువ నాయకుడు హరీష్ యాదవ్, బల్లా దేవరాజు నాయుడు, వెదురుకుప్పం పీఏసీ ఛైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుప్పయ్య, మాధవ నాయుడు, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చందు, గురునాథం, మధు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా



- పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వండి
- విలువైన వస్తువులు లాకర్లలో భద్రపరుచుకోండి

**నేటి సాక్షి, కొమరం భీం:** ఆసిఫాబాద్ జిల్లా ప్రజలకు ఎస్పీ నితికా పంత్ విజ్ఞప్తి సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే జిల్లా వాసులకు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ కీలక సూచనలు చేశారు. పండుగ సెలవుల్లో ఇళ్లకు తాళాలు వేసి ఎక్కువ రోజుల పాటు బయటకు వెళ్లే వారు, వెళ్లే ముందు తప్పనిసరిగా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు లేదా బీట్ పోలీస్ అధికారికి సమాచారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పండుగ సమయంలో కుటుంబ సమేతంగా గ్రామాలకు వెళ్లే వారు అధికంగా ఉంటారని, ఇదే అవకాశంగా భావించి దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉందని ఎస్పీ తెలిపారు. ముందుగానే పోలీసులకు సమాచారం ఇస్తే, పెట్రోలింగ్‌లో భాగంగా ఆయా ఇళ్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె వెల్లడించారు. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంకు లాకర్లలో లేదా సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచుకోవడం ఉత్తమమని సూచించారు. చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలను నివారించి పండుగను ప్రశాంతంగా జరుపుకోవచ్చని పేర్కొన్నారు. నేరాల నివారణలో ప్రజల సహకారం పోలీస్ శాఖకు ఎంతో అవసరమని, పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ఎస్పీ నితికా పంత్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.

# ప్రజా మలుపు క్యాలెండర్ ఆవిష్కరణ

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం అనిల్ చేతుల మీదుగా క్యాలెండర్ విడుదల
- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటానికి ప్రజా మలుపు అంకితభావం




**నేటి సాక్షి ,కోరుట్లలి( రాధారపు నర్సయ్య ):** కోరుట్ల పట్టణంలో ప్రజా మలుపు తెలుగు దినపత్రిక 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అన్నం అనిల్ మాట్లాడుతూ,ప్రజా మలుపు పత్రిక ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభంగా వ్యవహరిస్తూ, ప్రజా హక్కుల పరిరక్షణలో ప్రజా మలుపు పత్రిక చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ప్రజా సమస్యలు, సామాన్యుల గళం, అణగారిన వర్గాల కష్టాలు నిరంతరం పత్రికలో ప్రతిబింబిస్తున్నాయని, నిజాయితీగల జర్నలిజంతో ప్రజా మలుపు ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల పక్షాన నిలబడి, నిర్భయంగా పోరాటం కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా మలుపు జిల్లా ప్రతినిధి హుస్సేన్, సీనియర్ రిపోర్టర్ రాధారపు నర్సయ్య,కత్తి రాజ్ శంకర్,మీర్జా ముక్రం బైగ్,శ్రీధర్,సుజాయిత్ అలీ తదితరులు పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీ శక్తిపీఠం ఆధ్వర్యంలో దశ సహస్ర సుహాసిని పూజ

**నేటి సాక్షి తిరుపతి:** తిరుపతిలోని తారకరామ స్టేడియంలో శ్రీశక్తి పీఠం ఆధ్వర్యంలో దశ సహస్ర సువాసినీ పూజ ఘనంగా నిర్వహించారు శ్రీ శ్రీ రమ్యనందభారతీ మాతాజీ నేతృత్వంలో 10 వేల మంది సువాసినీలకు ప్రత్యేక పూజ నిర్వహించారు కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్దేశ్వరానంద భారతీ స్వామి అనుగ్రహాభాష్యంతో ఈ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో సుమారు10 వేల మంది మహిళలు ఒకేసారి దీపాలను వెలిగించడం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించడంతో అమెరికా నుంచి వచ్చిన ప్రతినిధి ఆ సర్టిఫికేట్‌ను కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్దేశ్వరానంద భారతీ స్వామికి అందచేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా టిడిపి అధ్యక్షురాలు పనపాక లక్ష్మి, బిజెపి సీనియర్ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా మార్పు బాలకృష్ణమ్మ వర్ధంతి



- **ఉపాధ్యాయ ఉద్యమానికి ఆయన సేవలు చిరస్మరణీయం: టిఆర్టిఎఫ్ నాయకులు**

**నేటి సాక్షి రాజన్న సిరిసిల్ల (కొక్కుల వంశీ):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ ఉద్యమ పితామహుడు మార్పు బాలకృష్ణమ్మ 13వ వర్ధంతిని టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా మార్పు బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణరెడ్డి మాట్లాడుతూ 1930 జూన్ 13న శ్రీకాకుళం జిల్లాలో జన్మించిన మార్పు బాలకృష్ణమ్మ గారు, తన తండ్రి నుంచి కమ్యూనిస్ట్ భావజాలాన్ని పుణికి పుచ్చుకుని, తుది శ్వాస వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అంకితమయ్యారని గుర్తు చేశారు. 1974 నుంచి 1985 వరకు 11 సంవత్సరాలు శాసన మండలి సభ్యునిగా సేవలందించి, ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకుడిగా శాసన మండలిని “ఉపాధ్యాయ ఉద్యమ వేదిక”గా మలిచారన్నారు. 1987 నుంచి 2008 వరకు సుమారు 30 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలో ఆప్టా-1938 అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ ఉపాధ్యాయ ఉద్యమానికి విశేష సేవలు అందించారని తెలిపారు. ఉపాధ్యాయులకు చారిత్రాత్మకమైన రీగ్రూపింగ్ ఇన్ స్కేల్, అప్రయత్న పదోన్నతులు సాధించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, గ్రాట్యుటీ, పెన్షన్, మెరుగైన వేతన సవరణలు సాధించడంలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారని వివరించారు. 2013 జనవరి 6న తుది శ్వాస విడిచే వరకు ఉపాధ్యాయులకు మార్గదర్శిగా, ఉద్యమకర్తగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. ఉపాధ్యాయ లోకానికి అపార సేవలు అందించిన మార్పు బాలకృష్ణమ్మ గారికి టిఆర్టిఎఫ్ జిల్లా నాయకులు జోహార్లు అర్పించారు.

**పాల్గొన్న వారు**

ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్నగారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆసాని అనిల్ రెడ్డి, నాయకులు గోలి రాధాకిషన్, గుగులోతు రమేష్, ఇప్పకాయల ప్రకాష్, గాజెంగి విష్ణు, సుల్తాన్ రాజు, బూట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతుల సమ్మేళనం..

**నేటి సాక్షి వేములవాడ: ( కోక్కుల వంశీ )** సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వేములవాడ పద్మావతి కల్యాణ మండపంలో వేములవాడ లోని 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనంలో జరుగగా, ఆ సభలో అఖిల భారత సమరసతా కళా విభాగం కన్వీనర్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత నిరుపేదలు,రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన ఈ సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షతకొనసాగుతున్నదని,అందువల్ల తెలంగాణాలో సంచార జాతి ప్రజల మధ్య సమరసాతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందని చెప్పారు. సంచారా జాతి పిల్లలకు హైదరాబాద్ లో ఉచిత విద్య అందిస్తున్నామని వారు చెప్పారు. రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డా సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల్ని చదివించాలని, బిక్షాటన మానెయ్యాలని,స్వాభిమానంగా బ్రతకాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో 14 సంచార జాతర కులాలకు సంబంధించిన వారు ఉన్నాయి సంచార జాతర కుటుంబాలకి 200 కుటుంబాలు చలికాలం నుండి రక్షించుకోవడానికి 200 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక



రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ గారు మాట్లాడుతూ చదువుకున్నప్పుడే సంచార జాతర కుటుంబాల్లో సరియైన జీవన వికాసం పెంపొందించుకుంటారని చెప్పడం జరిగింది సంచార జాతులకు నిజమైన రిజర్వేషన్లు ప్రతీక ఆర్థిక బడ్జెట్ రాష్ట్రం కేటాయించాలని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు కొల్లూరి రామారావు గారు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్ రాష్ట్ర నాయకులు గోపు బాలరాజు సంతోష్ కుమార్ సామాజిక సమరసత కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



- **మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు**

**నేటి సాక్షి :** బాపట్ల పట్టణంలో ద్విచక్ర వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో రవాణా శాఖ ఆధ్వర్యంలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం బ్రిడ్జి వద్ద గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తలకు గాయాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తున్న నేపథ్యంలో, నాణ్యమైన హెల్మెట్ వాడకం ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గిస్తుందని వివరించారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల పట్టణ సీఐ ఆర్. రాంబాబు, మాట్లాడుతూ, హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారి తీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, తమ కుటుంబాల భద్రతను దృష్టిలో ఉంచుకొని హెల్మెట్‌ను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు ప్రత్యక్షంగా హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమని పట్టణ సీఐ ఆర్. రాంబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంగారావు తెలిపారు.

# సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**నేటి సాక్షి,చేర్యాల :** భారత గడ్డపై సీపీఐ పందేళ్ళ ఉత్సవాల బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగనుందని ఈ సభలను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎన్నో పోరాటాలు త్యాగాలు నిర్వహించి కార్మిక, కర్షక పేద ప్రజల అభ్యున్నతి కోసం ఏర్పడిన సీపీఐ దేశ స్వతంత్ర్యం ఉద్యమం, తెలంగాణ రైతంగ సాయుధ పోరాటం, నిజాం రజాకార్ల వ్యతిరేక ఉద్యమం, తెలంగాణ ప్రత్యేక




రాష్ట్ర సాధన కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించి నిర్బంధాలను సైతం ఎదిరించి ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప చరిత్ర సిపిఐ పార్టీకి మాత్రమే ఉందన్నారు. బహిరంగ సభ ఈనెల 18న ఖమ్మం పట్టణంలో జరగనుందని ఈ సభలకు 40 దేశాల ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. చేర్యాల ప్రాంతం నుండి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, నంగి కనకయ్య, వలబోజు నరసింహాచారి, పొన్నబోయిన మమత, సుంకోజు రజిత, గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాసరెడ్డి, పొన్నబోయిన శ్రీనివాస్, బండారి సిద్దయ్య, ఎగుర్ల ఎల్లన్న, నంగి సత్తయ్య, పోచబోయిన పరమ శేఖర్, కర్రె ఆంజనేయులు, కేఆర్ రోహిత్ రెడ్డి, విజేష్ లు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల చర్చలు విఫలం

**మున్సిపల్ కార్మికులకు ఆశా వర్కర్ల మద్దతు.**

**నాలుగు రోజులుగా మున్సిపల్ కార్యాలయానికి తాళం**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ :** కాగజ్ నగర్ మున్సిపల్ కార్మికులు పట్టణ మున్సిపల్ కార్యాలయం ఎదుట చేపడుతున్నటువంటి సమ్మె 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో చర్చలకు పిలువగా కాగజ్నగర్ మున్సిపల్ కార్మికుల యూనియన్ ప్రధాన నాయకత్వం చర్చల్లో పాల్గొంది. చర్చల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో కార్మిక సంఘం సిఐటియు జిల్లా కార్యదర్శి రాజేందర్ చర్చల్లో భాగంగా వారికి వివరిస్తూ కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేస్తున్న కార్మికులకు గత 5 నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని బకాయిలో ఉన్న పి.ఎఫ్ ఈ.ఎస్.ఐ 2 కోట్ల రూపాయలు చెల్లించాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్ .పలుసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోని పరిస్థితి ఉంది. కాబట్టి కార్మికులకు గత 5 నెలల నుండి వేతనాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని కాగజ్నగర్ మున్సిపల్ లో పనిచేసే కార్మికులు పనిచేసిన కాలానికి వేతనాలు చెల్లించాలని ఆందోళనలు చేస్తే తప్ప గాని వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నది ఇప్పటికే మున్సిపల్ కార్మికులకు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అధికారుల తీరు మారే పరిస్థితి లేదు. తేదీ :3 జనవరి 2026 న ఉదయం 9 గంటల నుండి ప్రారంభం అయినా మున్సిపల్ కార్యాలయ ముట్టడి. నేటి వరకు కొనసాగుతూనే ఉందని కార్మికులకు ఎకౌంట్లో 5 నెలల వేతనాలు పీఎఫ్ 2 కోట్లు ఎకౌంట్లో జమ చేయాలని కోరారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉంటామని ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ , అడిషనల్ కలెక్టర్ మరియు కాగజ్నగర్ మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికుల పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించేలా కృషి చేయాలని చర్చల్లో మాట్లాడగా దీనికి స్పందించిన జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ మరియు జిల్లా ఉన్నత అధికారులు మాట్లాడుతూ కాగజ్ నగర్ మున్సిపల్ పట్టణంలో నీటి కొరత ఉందని మునిసిపల్ లో పనిచేస్తున్న వాటర్ మెన్ పంప్ ఆపరేటర్ లో నీటిని వదలకుండా బందు చేయడం సరైంది కాదని దీనివలన పట్టణంలో ఉన్న ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వీధుల్లో చెత్త పేరకపోయిందని విధుల్లో చేరి శుభ్రపరచాలని అన్నారు మూడు రోజుల తర్వాత ఒక నెల వేతనం చెల్లిస్తామని మార్చిలో మిగతా వేతనాలు పిఎఫ్ బిల్లులు చెల్లిస్తామని వెంటనే సమ్మె ఆపి విధుల్లోకి చేరుకోవాలని తెలుపడం వలన కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్న పీఎఫ్ 2 కోట్ల రూపాయలు చెల్లించేంతవరకు సమ్మెను ఉధృతం చేస్తామని తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె లో భాగంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మున్సిపల్ కార్మికులకు తమ మద్దతును తెలియజేస్తూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు చేస్తున్న పోరాటంలో తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు.

# వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఘన సన్మానం



**నేటి సాక్షి, కొమరం భీమ్ ఆసిఫాబాద్:** ఈరోజు ఆసిఫాబాద్‌లోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ క్యాంపు కార్యాలయంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్ గారు, డైరెక్టర్లు గాజుల జక్కన్న, వైరాగడే మారుతి పటేల్, మోర్లే విశ్వనాథ్ గార్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్‌ని కూడా సన్మానించారు. అనంతరం శ్యామ్ నాయక్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆసిఫాబాద్ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.